మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 7 - ఆగస్టు - 2026 : పేజీలు 12

## అనంతపురంలో జాతీయ హార్టికల్చర్ సంస్థలు ఏర్పాటు చేయాలి

### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి



**అనంతపురం, (న్యూఢిల్లీ) ఆగస్టు 06 మనంన్యూస్‌బ్యూరో :** అనంతపురం జిల్లాను దేశం లోనే ప్రముఖ హార్టికల్చర్ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్యలు తీసుకోవాలని కేంద్రవ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ వినతిపత్రం సమర్పించారు. అనంతపురం జిల్లాలో జాతీయ స్థాయి హార్టికల్చర్ సంస్థలు, పరిశోధన కేంద్రాలు, మార్కెటింగ్ మౌలిక సదుపా యాలను ఏర్పాటు

మిగతా 2లో

### 16 సంవత్సరాలుగా...

# ఆలయానికి మచ్చా!

- అభివృద్ధి జరగనివ్వకుండా అడుగడుగునా అడ్డంకులు
- 14 సంవత్సరాలుగా అందుబాటులోకి రాని మణికర్ణిక
- అడ్డదారిలో వచ్చి పాతుకుపోయిన అధ్యక్ష
- ఆవేదన, అభ్యర్థనలో కుల పెద్దలు
- ఆగ్రహంతో ఊగిపోతున్న యువజన సంఘం





**అనంతపురం, ఆగస్టు 6 మనంన్యూస్ :** 16 సంవత్సరాల క్రితం ఎన్నికలు జరుపుతామని న్యాయ నిర్ణేతగా వచ్చి అడ్డదిడ్డంగా అధ్యక్ష పదవిని సొంతం చేసుకున్నాడు. నాటి నుండి నేటి వరకు ఎన్నికలు లేవు. అలాగని ఆలయం అభివృద్ధి చెందిందా అంటే ఆయన మాత్రమే చెందాడు అన్న వాదన విన పడుతుంది. ఆలయ అభివృద్ధి,



మణికర్ణిక ఏర్పాటు కంటూ విరివిగా కాదు కాదు భారిగానే విరాళాలు సేకరించాడట. ఆలయంతో పాటు, ఆలయానికి అనుబంధమైన వాటికి సంబంధించిన ఆదాయ, వ్యయా లకు లెక్క జమ లేకుండా హాంఫట్ చేశాడట. జమ ఖర్చులకు సంబంధించిన ఆడిటింగ్ చేపట్టిన దాఖలాలు లేవు. వచ్చినది వచ్చినట్లుగాఏదైనాగానివిరాళాలు, అమ్మవారి కానుకలు సైతం కనుమరుగు చేశాడన్న బహిరంగ విమర్శలను మూట గట్టుకుంటున్నాడు. అది కూడా 16 సంవ త్సరాలుగా ఆలయానికే ఆయన ఓ మచ్చా అన్నట్లుగా

మిగతా 2లో

# నకిలీ హాల్చల్!



- రాజీవ్ కాలనీలో వెలుగులోకి ఫేక్ ఇంటి పట్టాలు
- కలవరపాటులో అన్ని వర్గాల ప్రజానీకం
- ఎమ్మెల్యే చొరవ చూపాలంటున్న స్థానికులు
- పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఓ బాధితురాలు ఫిర్యాదు
- చర్యలకు తహసిల్దార్ వెనకడుగు

**అనంతపురం, ఆగస్టు 6 మనం న్యూస్ :** అనంతపురంలో పనిచేసిన తహసిల్దార్ మోహన్ కుమార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి మహబూబ్ బాషా అనే వ్యక్తి భగత్ సింగ్ నగర్‌లో ప్లాట్ నెంబర్ 26పేరుతోనకిలీపట్టా పొందడమే కాకుండా కొందరు పంచాయతీ అధికారుల సహ కారంతో ఆస్తి పన్ను కూడా విధించుకున్నారని

మిగతా 2లో



ఎద్దు ఈనిందా గాడికి కట్టేయ్ అన్నట్లుగా తయారైంది కొందరు అధికారుల పరిస్థితి. తప్పు ఒప్పులు దేవుడికి ఎరుక, చేసింది తప్పని తెలిసిన, ఆ తప్పు ఆ అక్రమాన్ని సక్రమంగా రాజముద్ర వేసి మరి గ్రీన్ కార్పెట్ వేస్తున్నారట కొందరు అధికారులు. ఈ అధికారుల కాసుల వ్యామోహం తప్పుడు వెధవలకు కల్పతరువుగా మారుతుండట. అసలే అది నకిలీ, నకిలీ అని తెలిసిన ఆస్తి పన్ను విధించడం పై నిజమైన స్థలంలో పట్టా పొందిన బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ కు గత సోమవారం పిజిఆర్ఎస్ లో నకిలీ పట్టా విషయము ఆస్తిపన్ను విధించిన తీరును క్షుణ్ణంగా బాధితురాలు రోసీదా వివరించారు.

### కాసులు కురిపిస్తున్న సెల్ఫ్ సర్టిఫై....

# ఆగని "ఎల్టిపిల" అక్రమాలు..!

- భవన నిర్మాణాల్లో కుప్పలుతెప్పలుగా 14%పన్ను హాంఫట్
- చర్యలు తీసుకోలేక చేతులెత్తిస్తున్న కమిషనర్
- ప్రభుత్వ ఖజానాకి భారీగా రూ,కోట్లలో గండిపాటు
- ఇదిగో తాజాగా మనం చేతిలో మరికొన్ని ఆధారాలు

**అనంతపురం, ఆగస్టు 6 మనంన్యూస్ :** ఉపాధి కల్పించేలా ప్రభుత్వం ఎల్టిపిలకు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి సెల్ఫ్ సర్టిఫై అవకాశం కల్పించింది. ఈ నిర్ణయం ద్వారా ఒక రకమైన భవంతుల వరకు ప్రభుత్వ ప్లానింగ్ అధికారి ప్రమేయం లేకుండానే లైసెన్స్ టెక్నికల్ పర్సన్ లే ఒక మోస్తారు భవనాల వరకు అనుమతి మంజూరు చేయవచ్చు. ప్రస్తుతం అదే ఆ కొందరు ఎల్‌టిపిలకు కాసులు కురిపిస్తుందట. సాధారణంగాఏదైనా భవనానికి సంబంధించి అనుమతి కొరకు ఫైల్ అప్లోడ్ చేసిన సంబంధిత ఎల్టిపిలకు రూ,10వేల నుండి 20వేల వరకు ఫీజు ఇస్తారు. అయితే పెద్ద మొత్తాలకు అలవాటు పడిన కొందరు ఎల్టిపిలు అవకాశం



మిగతా 2లో

## లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమాలను ఆపేదే లేదు

- నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందే..!
- అనంతపురంలో 'రిలే నిరాహార దీక్ష'లు ప్రారంభం
- గుంతకల్లు, కదిరిలో అర్హత ఉన్నా అభ్యర్థులకు దక్కని పోస్టులు
- గుంతకల్లులో ఏకంగా టీడీపీ జెండాలు పెట్టుకుని బాధితుల ఆందోళన
- డీఎస్సీలో అక్రమాలు జరిగాయనడానికి ఇంతకంటే సాక్ష్యం కావాలా?
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్

మిగతా 2లో



# నకిలీ హల్చల్!

ఆవేదన చెందింది. ఈ విషయంపై స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితురాలు జిల్లా కలెక్టర్ ను కోరగా అందుకు స్పందించిన కలెక్టర్ తహసిల్దార్ కు రిఫర్ చేశారు. అయితే దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదు అన్నట్లుగా స్థానిక తహసిల్దార్ అన్ని తెలుసుకొని కూడా నకిలీ పట్టాలు పొందిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటివారు రాజీవ్ కాలనీలో వందల మంది ఉన్నారని, నకిలీ పట్టాలతో నిజమైన పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తక్షణం అలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకునేలా కలెక్టర్ మరోసారి చరవ చూపాలని, ఇలాంటివారిపైనా అర్బన్ ఎమ్మెల్యే కూడా చర్యలకు సహకరించాలని పలువురు కోరుతున్నారు.

## కాసులు కురిపిస్తున్న సెల్ఫ్ సర్టిపై....

## ఆగని "ఎల్టిపిల"అక్రమాలు!


వక్రపనులు!


నిఘా ఏదీ!?

ఇచ్చిన ప్రభుత్వానికే తిన్నింటి వాసాలు లెక్కబెడుతున్నారని స్పష్టంగా తెలుస్తుంది. అయితే ఇంత దారుణంగా ప్రభుత్వ ఖజానాకి రూ కోట్లలో గండి పొడుస్తున్న తక్షణ చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్ తమ లాగిన్ కు రాలేదని చర్యలు తీసుకోలేక చేతులెత్తేస్తున్న దౌర్భాగ్యం అనంత నగర పాలక సంస్థలో చోటు చేసుకుంటుంది.. గతంలో ఇదే విషయంపై మనం దినపత్రిక కొన్ని ఆధారాలతో ఓ రెండు కథనాలు కూడా ప్రచురించింది.జులై 17న నగరపాలక సంస్థలో లైసెన్స్ టెక్నికల్ పర్సన్ల వక్ర పనులు అంటూ ఒక కథనాన్ని పక్క ఆధారాలతో అటు అహుడా ఇటు నగరపాలకలోని కొందరు ఎల్టిపిలు పన్నుల రూపేనా భవన నిర్మాణాల్లో ప్రభుత్వానికి పోవాల్సిన మొత్తాలను దిగమింగుతున్న వైనాన్ని స్పష్టంగా తెలియజేశాము. ఆగస్టు 3న నిఘా ఏది అంటూ మరో కథనాన్ని అందరికీ తెలిసేలా కొందరు ఎల్టిపిల అక్రమాల బాగోతాన్ని వివరించాము. అయినా వారిలో ఇసుమంతైనా భయం లేకుండా అవినీతి నిరోధక శాఖ అధికారులు తమపై నిఘా ఉంచారన్న ఆలోచన కూడా లేకుండా బరితెగించి మరి వ్యవహరిస్తున్నారు.

14% పన్నులు హంఫట్ ఇదిగో ఆధారాలు... మంజునాథరావు ఫైల్ నెంబర్ పేరు /1001/0120/2026, ఎం పవన్ కుమార్ రెడ్డి /1001/0124/2026, ఎల్టిపి పేరు కనిపించకుండా మరొకటి ఇండస్ట్రీ పేరుతో 1001/0149/బి /ఏటీపీ /బనెకో /2025, వివన్ కృష్ణ 1001/0078/బి /ఏటీపీ /జెన్ /2026, సాయి కిశోర్ 1001/0043/బి /ఏటీపీ /జియన్ /2026, మంజునాథ్ మరో అపార్ట్మెంట్ 1001/0305/బి / ఏటీపీ,/ ఎస్ ఆర్ డి ఎన్ /2025. ఎస్ దాదా 1001/0025/బి / ఏటీపీ/ వి ఎన్ వై ఎన్ /2026లు ఇలా వీరంతా భవన నిర్మాణాల్లో ప్రభుత్వానికి పోవాల్సిన పన్నులు ఎగ్గొట్టి వారి వారి సొంత ఆస్తులను పెంచుకుంటున్నారని తెలుస్తోంది. గత రెండు కథనాల్లో కూడా ఇదే విషయాలను మనం స్పష్టంగా అందరికీ అర్థం అయ్యేలా వివరించింది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్ బాధ్యతగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి తప్పు చేసిన వారినీ బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు అనుమతుల పేరుతో ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ జరిగేలా తగినచర్యలు తీసుకోవాలని మరికొందరు నిజాయితీ ఎల్టిపిలు కోరుతున్నారు.




నిఘా ఏది !?

# అనంతపురంలో జాతీయ హార్టికల్చర్ సంస్థలు ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

చేయాలని ఆయన కోరారు. అనంతపురం జిల్లా ప్రస్తుతం "ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్"గా పేరుగాంచిందన్నారు. జిల్లాలో సుమారు 1,21,761 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతుండగా, ఏటా 32.63 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. అరటి, దానిమ్మ, బత్తాయి, నారింజ, బొప్పాయి, జామ, సపోటా వంటి పండ్ల ఉత్పత్తిలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని కేంద్ర మంత్రి కి వివరించారు.వరుసకరువుల కారణంగా వేరుశెనగ సాగు తగ్గినప్పటికీ రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లి తమ ఆదాయాన్ని పెంచుకున్నారని పేర్కొన్నారు. అనంతపురం రైతులు ప్రస్తుతం 26 రకాల పండ్ల పంటలు, 29 రకాల కూరగాయలు, 8 రకాల సుగంధ ద్రవ్యాలు, 7 రకాల తోటల పంటలు, 10 రకాల పూల పంటలు, 5 రకాల ఔషధ మొక్కలు సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అవకాడో, లీచీ, మకాడామియా, నాన్-చిల్లింగ్ ఆపిల్ వంటి విదేశీ పంటలను కూడా విజయవంతంగా సాగు చేస్తూ ఆధునిక వ్యవసాయసాంకేతికతనుస్వీకరిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రాయలసీమ హార్టికల్చర్ హబ్ కార్యక్రమం ద్వారా వచ్చే మూడు సంవత్సరాల్లో అనంతపురం జిల్లాలో మరో 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు విస్తరించనుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.40,000 కోట్లతో పాటు కేంద్రం నుంచి రూ.60,000 కోట్ల సహకారం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాయలసీమను దేశంలోనే అతిపెద్ద ఉద్యాన కేంద్రంగా మార్చే సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా కేంద్ర ప్రభుత్వం అనంతపురంలో నాలుగు కీలక సంస్థలను ఏర్పాటు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.జాతీయ ఉద్యానవన మండలి (నేషనల్ హార్టికల్చర్ బోర్డు ) ప్రాంతీయ కార్యాలయం:రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం, నాణ్యమైన నాట్ల సరఫరా, పంట అనంతర మౌలిక వసతులు, మార్కెటింగ్ అనుసంధానం,ఆర్థికసహాయం అందించేందుకు అవసరమని సూచించారు. జాతీయ హార్టికల్చర్ శిక్షణ కేంద్రం:ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన ఉత్పత్తి, పంట అనంతర నిర్వహణ, ఎగుమతి ప్రమాణాలపై రైతులు, యువ పారిశ్రామికవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ అందించేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాంతీయసిట్రస్పరిశోధన కేంద్రం: అనంతపురంలో సుమారు 38 వేల హెక్టార్లలో బత్తాయి సాగు జరుగుతున్న నేపథ్యంలో వైరస్ రహిత నాణ్యమైన నాట్లు, పరిశోధన, ధృవీకరించిన బడ్వుడ్ సరఫరా కోసం ప్రత్యేక పరిశోధన కేంద్రం అవసరమని వివరించారు. టెర్మినల్ మార్కెటింగ్ ఫెసిలిటీ: గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకేజింగ్, కోల్డ్ స్టోరేజ్, రైపెనింగ్, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి సమగ్ర సదుపాయాలతో కూడిన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే పంటఅనంతర నష్టాలు తగ్గడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర లభించి ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు. ఈ నాలుగు కేంద్రాల ఏర్పాటు వల్ల అనంతపురం జిల్లాతో పాటు మొత్తం రాయలసీమ హార్టికల్చర్ రంగం దేశవ్యాప్తంగా మరింత గుర్తింపుపొందుతుందని, రైతులఆదాయం పెరగడం,గ్రామీణ ఉపాధి అవకాశాలు విస్తరించడం, ఎగుమతులుపెరగడం,సుస్థిర వ్యవసా యాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని ఎంపీ అంబికా కోరారు.

# లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమాలను ఆపేదే లేదు




**అనంతపురం, ఆగస్టు 06 మనంన్యూస్ :**

డీఎస్సీ-2025 నియామకాల్లో అక్రమాలు జరిగాయని,ఇందుకునైతికబాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందేనని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అనంత వెంకటరామిరెడ్డిఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి. తొలి రోజు దీక్షలో వైఎస్ ఆర్సీపీ యువజన విభాగం, ట్రేడ్ యూనియన్ నేతలు, 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్లకు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులుకూర్చున్నారు.దీక్షా శిబిరాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై మండిపడ్డారు. ఇందుకోసం ఏకంగా జీవోలను కూడా మార్చారని విమర్శించారు. ఇదే ఉమ్మడి అనంతపురం జిల్లా లోనిగుంతకల్లు, కదిరిలో అర్హత ఉన్నా అభ్యర్థులకు టీచర్ పోస్టులు రాలేదని తెలిపారు. గుంతకల్లులో ఓ టీడీపీ నాయకుడి కుమార్తె పద్మావతి తనకు అన్యాయం జరిగిందని టీడీపీ జెండాలు పెట్టుకుని కుటుంబ సభ్యులతో మునిసిపల్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేస్తున్నారని తెలియజేశారు. కదిరిలో దివ్యాంగ అభ్యర్థికి అర్హత ఉన్నా పోస్టు రాలేదన్నారు. సదరు అభ్యర్థి తన వైకల్యానికి సంబంధించి మెడికల్ రీఎగ్జామ్ చేసుకుని వెళ్లినా పోస్టు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.డీఎస్సీనియామకాల్లో అక్రమాలు జరిగాయని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం మరొకటి కావాలా? అని ప్రశ్నించారు. నారా లోకేష్ రాజీనామా చేసే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# 16 సంవత్సరాలుగా... ఆలయానికి మచ్చా!

పేరును స్వార్థకం చేసుకుంటున్నాడట కొత్త ఊరు అమ్మవారి శాల పదవహేళ్ల అధ్యక్షుడు మచ్చా నరసింహులు. పలువురు ఆర్యవైశ్య కుల పెద్దలు, యువజన సంఘం నాయకుల కన్నీటి వేదన, అభ్యర్థన, ఆగ్రహ జ్వాలలతో మనం కు అందించిన సమాచారం మేరకు...

**వివరాలు ఇలా ఉన్నాయి..** అనంతపురం నగర నడిబొడ్డున క్లాక్ టవర్కు ఆనుకొని కొత్త ఊరి అమ్మవారి శాలలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఉంది. గత 16 సంవత్సరాలుగా ఎలాంటి ఎన్నికలు జరగకుండా తానే అధ్యక్షుడు ఎప్పటికీ తానే అధ్యక్షుడు అన్నట్లుగా అధ్యక్ష మచ్చా ప్రదర్శిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆలయానికి సంబంధించిన విరాళాలు కానీ ఖర్చుకు సంబంధించిన వివరాలు కానీ సక్రమంగా బుక్ రికార్డింగ్ లో నమోదు కావడం లేదట. దేవాలయానికి సంబంధించిన అనుబంధం వాటిని ఆడిటింగ్ చేయాలని కుల పెద్దలు పట్టు బడుతున్న, పలువురు కార్యవర్గ సభ్యులు నిలదీస్తున్న ఎవరిని లెక్క చేయకుండా అంతా తనదే అన్నట్లుగా ఆయన వ్యవహారం తయారైందని , ఆయన చేస్తున్న వక్ర పనులకు తాడిపత్రికి చెందిన ఓ ముఖ్య నేత పేరు చెప్పి పలువురిని భయభ్రాంతులకు కూడా గురి చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.

**14 సంవత్సరాలుగా అందుబాటులోకి రాని అనంత మణికర్ణిక ....**కొత్త ఊరి అమ్మవారి శాలకు అనుబంధంగా అభివృద్ధిలో భాగంగానే దహన వాటిక నామకరణం మణికర్ణిక ను నాటినుండి 14 సంవత్సరాలుగా నిర్మాణం చేపడుతూనే ఉన్నారు. ఈ మధ్యన కొందరు కుల పెద్దలు విసుకు చెంది గట్టిగానే అధ్యక్షుడిని ప్రశ్నించగా అప్పటికప్పుడు ట్రయల్ రన్ నిర్వహించారే గానీ నేటికీ అందుబాటులోకి మాత్రం తీసుకురాలేదు. ఈ దహనవాటికకు కూడాభారీగానేపలువురి నుండివిరాళాలు సేకరించారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. పూర్తి అయిన అందుబాటులోకి తీసుకురాకపోవడం పైనే ఆర్యవైశ్య యువజనసంఘంనాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలోని ఈమచ్చాకు సంబంధించిన మరిన్ని వివరాలు మరొక కథనంలో వివరిస్తాము.

**ఓపిక నశించింది ఇక ఉద్యమిస్తాం....**ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించకుండా తానే రాజు తానే మంత్రి తానే సైనికుడు అన్నట్లుగా కార్యవర్గ సభ్యులను సైతం లెక్క చేయకుండా ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకుంటూ ఆలయ అభివృద్ధికి అడ్డంకిగా మారిన పదవహేళ్లుగా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మచ్చాపై ఇక ఉద్యమ పోరాటానికి శ్రీకారం చుడతామని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు వెంకటేష్, దీక్ష సమితి కార్యదర్శి మధుబాబు, యువజన సంఘం కార్యదర్శి టంగుటూరి సుజన్ కుమార్ లు స్పష్టంగా తెలియజేశారు.





# ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

**సోమందేపల్లి టౌన్ ఆగస్ట్ 6 మనం న్యూస్ :**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మండల కూటమి నాయకులు గురువారం భూమి పూజ చేశారు. మండల కేంద్రంలోని పురాతన శ్రీ పేట వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుకవైపున రూ.88.10 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి కుళాయి(ట్యాప్) ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక పథకం జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యం. అందులో భాగంగా ప్రతి గ్రామీణ కుటుంబానికివ్యక్తిగతకుళాయి ద్వారా తగినంత తాగునీరు అందించడం,నాణ్యమైన నీరుసరఫరా అయ్యే నీరు తాగునీటికి తగిన నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా చూసేందుకు పరీక్షలు నిర్వహించడం,గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సురక్షితమైన నీటి సరఫరా కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నాయకులు మాట్లాడుతూ సోమందేపల్లి పట్టణ ప్రజల త్రాగునీరు కష్టాలను మంత్రి సూతమ్మకు తెలపడంతో ఆమె వెంటనే స్పందించి మండల కేంద్రానికి రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను మంజూరు చేశారు. తెలియజేసిన వెంటనే రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను మంజూరు చేశారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకట రమణ,వాల్మీకికార్పొరేషన్‌డైరెక్టర్‌డి వి ఆంజనేయులు, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గ కార్యవర్గసభ్యులునీరుగంటి చంద్రశేఖర్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ,మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి,సిద్ధలింగప్ప, భానుకీర్తి,త్రీ మ్యాన్ కమిటీ సభ్యులు బాబయ్యా, మహేంద్ర,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,జనసేన పార్టీ రంగేపల్లి నాగరాజు,వరలక్ష్మి, పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ,క్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి,రమేష్ ,బూత్ కన్వీనర్ డి.ఆర్. సోము,ప్రకాష్, నాగరాజు, సూరి, నటరాజ్,శంకరా, రామాంజినేయులు,రేషన్ డీలర్లు బాలు,పరంధామ,మురళి,లక్ష్మీ నారాయణ కాంట్రాక్టర్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై బాధ్యత వహించి నారా లోకేష్ రాజీనామా చేయాలని రిలే నిరాహార దీక్షలు

### అనంతపురంలో వైఎస్ఆర్‌సీపీ 'రిలే నిరాహార దీక్ష'లు ప్రారంభం



**అనంతపురం, ఆగస్టు 06 మనంన్యూస్** : డీఎస్సీ–2025 నియామకాల్లో అవకతవకలపై సీబీఐ విచారణతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభ మయ్యాయి.రిలే దీక్షల్లో కూర్చున్న వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం, ట్రేడ్ యూనియన్ నేతలు, 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్లకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,యువత,నిరుద్యోగులుపాల్గొన్నారు.ఈనెల 9వతేదీవరకు కొనసాగనున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగనున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు.తొలి రోజు దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి.

# డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

### మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 6 మనంన్యూస్ :** నిరుద్యోగ యువత భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ గురువారం పరిగి మండల కేంద్రంలోవిద్యార్థి, యువజన విభాగం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార చేపట్టారు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యతవహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ నియామకాలప్రక్రియపై వెలువడుతున్న ఆరోపణలు, పారదర్శకతపై వ్యక్తమవుతున్న సందేహాలు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగ యువతలో తీవ్ర ఆందోళన నెలకొల్పాయని పేర్కొన్నారు. ఉద్యోగం కోసం సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన అభ్యర్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు,ఎన్నికల సమయంలో ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, పారదర్శక నియామ కాలు అంటూ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించారని ఆమె ఆరోపించారు. యువతను ఆశలతో నిలబెట్టి, చివరకు అనిశ్చితిలోకి నెట్టడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శన మన్నారు. డీఎస్సీ వ్యవ హారంపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన నెలకు 3,000 నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఖాళీగాఉన్న అన్నిప్రభుత్వ ఉద్యోగాలనుఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగాభర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.నిరుద్యోగయువత,విద్యార్థుల భవి ష్యత్తుతో ఎవ్వరూ రాజకీయాలు చేయొద్దని ఆమె హెచ్చరించారు. యువతకు న్యాయం జరిగే వరకు, డీఎస్సీ వ్యవహారంపై పూర్తి స్పష్టత వచ్చే వరకు, ఎన్నికల హామీలన్నీ అమలయ్యే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు,రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగయువతగొంతును వినకుండా కాలయాపన చేస్తే ఈ పోరాటాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయివరకు విస్తరించి, ప్రజాస్వామ్య బద్ధంగా మరింతతీవ్రంగా కొనసాగిస్తామని హెచ్చరించారు.

# మా పిల్లల వివాహాలకు తప్పక రావాలని ఆహ్వానం

### విజయవాడలో టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి తమ కుమారుడు, కుమార్తెల వివాహానికి ఆహ్వానించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**అనంతపురం, ఆగస్టు 06 మనంన్యూస్** : విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటీశాఖ మంత్రి నారాలోకేష్‌నిఅనంతపురంజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,టిడిపియువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు.పూలనాగరాజుకుమారుడు,గుమ్మనురు జయరాం కుమార్తె వివాహం ఆగస్టు 30న జరగనున్న నేపథ్యంలో వివాహ ఆహ్వాన పత్రికనుమంత్రి నారా లోకేష్‌కిఅందజేసి, కుటుంబసమేతంగా విచ్చేసినూతనవధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన నారా లోకేష్ వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# జిల్లాకు నియోజకవర్గం వారీగా అదనపు ఏఈఆర్‌ఓల నియామకం

### జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 06 మనంన్యూస్ :**



అనంతపురం జిల్లాకు నియోజకవర్గం (మండలాల) వారీగా అదనపు ఏఈఆర్‌ఓలను భారత ఎన్నికల సంఘం నియామకం చేసిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా ఇందుకు సంబంధించిన గెజిట్ ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసిందని తెలిపారు. ఇంతకుముందు ఉన్న ఏఈఆర్‌ఓలకు అదనంగా సహాయక ఎన్నికల నమోదు అధికారుల (ఏఈఆర్‌ఓ)ను నియమించడం జరిగిందని తెలిపారు. 148 – రాయదుర్గం నియోజకవర్గం : డి.హీరేహాల్, కనేకల్, బొమ్మనహళ్, రాయదుర్గం రూరల్, రాయదుర్గం అర్బన్, గుమ్మగట్ట మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా నియమించారు. 149 – ఉరవకొండ నియోజకవర్గం : ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్, బెలుగుప్ప, అదనపు కుడేరు మండల పరిషత్ అధికారులుగా నియమించారు.150 – గుంతకల్ నియోజకవర్గం : గుంతకల్ రూరల్, గుంతకల్ అర్బన్ కు అసిస్టెంట్ సిటీ ప్లానర్ను , గుత్తి రూరల్, గుత్తి అర్బన్ కు ఎంపీ ఎలక్షన్స్ ఇంజనీర్ ను , పామిడి మండలాలకు పరిషత్ అభివృద్ధి అధికారులను నియమించారు. 151 – తాడిపత్రి నియోజకవర్గం : పెద్దవడుగూరు, యాడికి రూరల్, పెద్దపప్పూరు, తాడపత్రి రూరల్ కు మండల పరిషత్ అభివృద్ధి అధికారు లను నియమించారు. తాడపత్రి అర్బన్కు మున్సిపాలిటీ డిప్యూటీ ఇంజనీర్ లో నియమిం చారు.152 – సింగనమల నియోజకవర్గం : బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల, సింగనమల, పుట్లూరు మండలాలకు పరిషత్ అధికారులను నియమించారు.153 – అనంతపురం అర్బన్ నియోజకవర్గం : అనంతపురం అర్బన్ కు పౌర సరఫరాల డిప్యూటీ తాసిల్దారును, అనంతపురం అర్బన్ కు సూపరింటెండెశిట్ ఇంజనీర్( ఏఎంసి ), ప్రణాళిక అధికారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్–1( ఏఎంసి ), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్–2( ఏఎంసి ) లను నియమించారు.154 – కళ్యాణదుర్గం నియోజకవర్గం : కళ్యాణ్ దుర్గం అర్బన్ కు ప్రణాళిక అధికారి, కళ్యాణ్ దుర్గం గ్రామీణ కు మండల పరిషత్ అధికారి, కుందుర్పి, కంబదూరు, సెట్టూరు, బ్రహ్మసముద్రం కు మండల పరిషత్ అధికారులను నియమించారు.155 – రాప్తాడు నియోజకవర్గం : అనంతపురం రూరల్ కు డిప్యూటీ తాసిల్దార్, డిపి కి మండల పరిషత్ అధికారిని,మండల స్వర్ణ గ్రామం అధికారి, ఆత్మకూరుకు , కనగానపల్లి, రామగిరి,చెన్నేకొత్తపల్లి మండల పరిషత్ అధికారులను నియమించారు.

# లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.3.71 లక్షలు



**లేపాక్షి, ఆగస్టు 6, మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి వారి ఆలయ శాశ్వత హుండీని గురువారం లెక్కించారు. గత మూడు నెలల కాలానికి హుండీ ద్వారా రూ.3,71,842 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.హెచ్. నరసింహమూర్తి తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని జిల్లా దేవాదాయ శాఖ అధికారి బి. నరసింహారాజు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు, కమిటీ సభ్యులు కంచిసముద్రం నరసప్ప, అంగడి అంజినప్ప,వై.వి.త్రివేణి,పుష్పలత, భక్తులు,ఆలయసిబ్బంది పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన కానుకలతో ఆలయానికిరూ.3.71 లక్షలఆదాయం సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి ఎం.హెచ్. నరసింహమూర్తి వెల్లడించారు.

## రాష్ట్ర మంత్రి బి నాగేంద్రకు అఖండ స్వాగతం

### అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తానన్న మంత్రి బి నాగేంద్ర



**బళ్ళారి, ఆగస్టు 06 మనం ప్రతినిధి :** ఎంతో ఉత్కంఠంగా కొనసాగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో, బళ్లారి గ్రామీణ విభాగం ఎమ్మెల్యే, బి నాగేంద్రకు రెండవసారి అవకాశం లభించింది. ప్రమాణ స్వీకరణ అనంతరం బళ్ళారికి విచ్చేసినమంత్రి బినాగేంద్రకు పార్టీ కార్యకర్తలు నాయకులు అఖండ స్వాగతం పలికారు. గురువారం ఉదయం వేలాదిమంది పార్టీ కార్యకర్తలు నాయకులతో బళ్లారి గ్రామీణ వ్యాప్తిలో ఉన్న చెల్లగురికి ఎర్రి తాత మఠానికి సందర్శించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆదేశాలు మేరకు జిల్లాలో కరువు సమీక్ష నిర్వహించడంతోపాటు, తుంగభద్ర జలాశయం కాల్వల నీటి విడుదలకు పనిచేస్తానని,రైతుల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయంగా తెలిపారు. అనంతరం వందలాది వాహనాలలో భారీ ర్యాలీ నిర్వహించి, నగరంలోని కనకదుర్గమ్మ, కుమారస్వామి దేవస్థానంలో సైతం దర్శనం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న కరువు పరిస్థితుల సమీక్షకు గ్రామాలకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు బి నాగేంద్ర అభిమానులు జిల్లా స్థాయి అధికారులు నూతన మంత్రి బి నాగేంద్ర కు అభినందనలు తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాలు, బేటీ బచావో-బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం

**లేపాక్షి,ఆగస్టు 6, మనంన్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని లేపాక్షి మండలం చోళసముద్రం -కోడిపల్లి గ్రామంలో సీడీపీఓ ఆదేశాల మేరకు సూపర్వైజర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు బేటీ బచావో - బేటీ పడావో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యుడు డాక్టర్ రాజు కుమార్ తల్లిపాల ప్రాముఖ్యత, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణ, ఆడపిల్లల విద్యాభివృద్ధి, రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కే కళావతి, సూపర్వైజర్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

### - 31,000 వేలు ఆర్థిక సాయం చేసిన ఉపాధి సిబ్బంది



**బెలుగుప్ప ఆగస్టు 6 మనంన్యూస్ :** మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బోయ యాసాపురం ఎర్రి స్వామి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో, వ్యవసాయ అధికారి అదేవిధంగా ఉపాధి హామీ సిబ్బంది అక్కడి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధి పథకం సిబ్బంది వారి కుటుంబానికి 31 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

# శాంతియుత దీక్షలు చేస్తుంటే దాడులా?

- చరిత్రలో ఎంతో మంది నియంతలు కాలగర్భంలో కలిశారు
- భవిష్యత్‌లో చంద్రబాబుకూ అదే గతి పడుతుంది
- విజయవాడ ఘటనపై అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు



**అనంతపురం, ఆగస్టు 06 మనం న్యూస్ :** విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుపై టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమ, అతడి అనుచరులు దాడి చేసిన ఘటనను వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంఎదుటఅనంతవెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలోనే విజయవాడలో దీక్షలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ శ్రేణులపై దాడి ఘటనపై ఆయన స్పందించారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దాడులు, దౌర్జన్యాలు ఎక్కువ య్యాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని అన్నారు. నియంతల్లా వ్యవహరించిన వాళ్లు ఎంతో మంది కాలగర్భంలో కలిసిపోయా రని, చంద్రబాబుకూ అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా యువత ఉద్యమిస్తే ప్రధాని మోదీ దిగొచ్చి కేంద్ర విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారని, మోదీ అండ ఉందని విర్రవీగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసే హక్కులను కాలరాయొద్దని హితవు పలికారు.

# వైసీపీ రిలే నిరాహార దీక్షలకు సీపీఐ మద్దతు

### – అనంతలో సంఘీభావం ప్రకటించిన సీపీఐ జగదీష్, ఇతర నేతలు



**అనంతపురం, ఆగస్టు 06 మనం న్యూస్ :** విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సీపీఐరాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిం చిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ తెలిపారు. గురువారం అనంతపురం మునిసిపల్ కార్యాలయం ఎదుట వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు ఆయన సంఘీభావం ప్రకటిం చారు. జగదీష్‌తో పాటు సీపీఐ, ఏఐవైఎఫ్ నేతలు లింగమయ్య,రమణ, శ్రీరాములు తదితరులు దీక్షా శిబిరంలో కూర్చుని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ అక్రమాల్లో అక్రమాలు జరిగాయని, పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల దందాలు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. విజయవాడలో శాంతియుతంగా రిలే దీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్మే మల్లాది విష్ణుపై దాడులకు పాల్పడడం మంచిది కాదన్నారు. అనంతపురం జిల్లాలోని యాడికిలోనూ వైఎస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు జరిగాయన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు వీటికి సమాధానం ఇవ్వాలన్నారు. తాడిపత్రిలో మీరే రాజులు.. మరొకరు రాకూడదని శాసిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఒక మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి రావడం దారుణమన్నారు. విజయవాడ, యాడికిఘటనలకుపోలీసులుబాధ్యత వహించాలని తెలిపారు. ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తే చంద్రబాబుకు నూకలు చెల్లుతాయని హెచ్చరించారు. రిలేదీక్షలకు సీపీఐ మద్దతు ప్రకటించడంపై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. భవిష్యత్‌లో కూడా చంద్రబాబు అప్రజాస్వామికచర్యలు, ప్రజావ్యతిరేక విధానాలపై కలిసికట్టుగా పోరాడుతామని చెప్పారు.

# అంగరంగా వైభవంగా కెఎన్ పల్లి సురేష్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ టిడిపి శ్రేణులు
- శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంనకు రూ 10 వేలు విరాళం
- వృద్ధాశ్రమంలో అన్నదానం



**మడకశిర,ఆగస్టు 06,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గుడిబండ మండలం,కెఎన్ పల్లి గ్రామానికి చెందిన కెఎన్ పల్లి సురేష్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేములు,అభిమానులు తదితరులు ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా ఘనంగా జరుపుకున్నారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాశీడు రంగప్ప తదితరులు,టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు ,ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం పార్టీ శ్రేణులు కెఎన్ పల్లి సురేష్ తో పాటు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు సురేష్ కు స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఘనంగా సత్కరించారు.రొళ్ల మండలంలోని టిడి పల్లి గ్రామంలోనిశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంనకు తన జన్మదిన సందర్భంగా రూ 10వేలు విరాళంగా సురేష్ నగదు అందించారు. అదేవిదంగా మడకశిర మండలంలోని తులసిదామ వృద్ధాశ్రమం, శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. అదేవిదంగా ప్రభుత్వ అస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసారు.దింతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు.ఈ సందర్బంగా కె ఎన్ పల్లి సురేష్ మాట్లాడుతూ తన





జన్మదినోత్సవం సందర్బంగా తనకు ప్రత్యేక్షంగా, పరోక్షంగాఫోన్లో,మెసేజ్,వాట్సాప్,సోషల్ మీడియా తదితరవిధాలుగాశుభాకాంక్షలు తెలియజేసీ ఘనంగా సత్కరించించి దీవించి,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దలకు,కుంచిటి వక్కలిగా సోద రులకు,యూత్స్,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు,అభిమానులకు,యావన్మశీది ప్రజానికానికి,ప్రతి ఒక్కరికి కెఎన్‌పల్లి సురేష్ పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు

# పాడి రైతును భయపెడుతున్న లంపి స్కిన్ వ్యాధి

▪ ఒళ్లంతా ముద్ద చర్మంగా మారుతున్న పశువులు ▪ క్యాంప్రిపాక్స్ వైరస్ అంటు వ్యాధి ▪ పాడి రైతు మేల్కొనకపోతే తీవ్ర నష్టం



**బత్తలపల్లి, ఆగస్టు 5 మనం న్యూస్:** అంతా సజావుగా జరుగుతున్న సమయంలో పాడి రైతులకు తీవ్ర భయాందోళనలు తప్పడం లేదు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వర్షాలు రాక పంటలు సక్రమంగా పండగ రైతులు పాడి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా కూడా పాడి రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది. ఇదే సమయంలో ఆ రైతుకు అంతు చిక్కని లంపి స్కిన్ డిసీజ్ (ఎల్ఎస్డీ) వ్యాధులు అంటుతుండడంతో పశువుల ఒళ్లంతా దుద్దుర్ల కట్టి పాలుశాతం తగ్గుతూ రోజు రోజుకు పాడిపశువులు బలహీనత అవుతున్నాయి. వీటివల్ల పాడి రైతులు అనేక చికిత్సలు చేయించుకుంటూ కరువుకాలంలో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు.

ముద్ద చర్మం వ్యాధి...ముద్ద చర్మం వ్యాధిని లంపీ స్కిన్ డిసీజ్ (ఎల్ఎస్ డీ) అంటారు. ఇది క్యాప్రిపాక్స్ వైరస్ వల్ల ఆవులకు సోకే తీవ్రమైన అంటువ్యాధి. ఇది దోమలు, ఈగలు, పేలు కుట్టడం ద్వారా పశువులకు వేగంగా వ్యాపిస్తుంది. మనుషులకు ఈ వ్యాధి సోకే అవకాశాలు లేవు.

ప్రధాన లక్షణాలు:-పశువులకు మొదటగా 2-3 రోజులుతీవ్రమైనజ్వరం వస్తుంది.శరీరం అంతటా, ముఖం, మెడపై గట్టిగా ఉండే గుండ్రని చర్మపు ముద్దలు (బుడిపెలు/కణితులు) ఏర్పడతాయి. నోరు, ముక్కులో పుండ్లు ఏర్పడి విపరీతంగా చొంగ కారుతుంది.పశువులలో పాల ఉత్పత్తి అకస్మాత్తుగా పడిపోతుంది.

మేత సరిగ్గా మేయవు. బలహీనంగా మారుతాయి. ఆ సమయంలో రైతులు సంబంధిత వైద్యున్ని కలిసి చికిత్సలు ప్రారంభించాలి.

నివారణ, జాగ్రత్తలు:ఆరోగ్యంగా ఉన్న పశువులకు వెంటనే లంపీ స్కిన్ వ్యాక్సిన్ (లేదా గోట్‌పాక్స్ టీకా) వేయించాలి.వ్యాధి సోకిన పశువులను మిగతా మందకు దూరంగా వేరుగా ఉంచాలి.పశువుల కొట్టంలో దోమలు, ఈగలు చేరకుండా శుభ్రంగా ఉంచాలి. మందులు పిచికారీ చేయాలి. జాగ్రత్తలు తీసుకోకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది. వైద్యుల సలహాలు పశువులకు ఈ వైద్యం నయం అయ్యేవరకు కచ్చితంగా రోజు శ్రద్ధ తీసుకోవాలి.

నిత్యం చికిత్సలు చేయించాలి...: వ్యాధి లక్షనాలు బట్టి యాంటీబయోటిక్,యాంటీ ఇన్ఫ్లామెటరీ సూది మందు 5 రోజులు వేయించాలి.గాయాలకు శరీరం మొత్తం వేప ఆకు కషాయం పట్టిశీలి. మేపు మేయలేవు కావున రాగి అంబలి బెల్లంతో చేసి త్రాపించాలి. ఇలా ప్రతిరోజు నిత్యం చికిత్సలు చేయించాలి.మనముకూడాజాగ్రత్తలు తీసుకుంటేనే నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గ్రామాలలో పశు వైద్య క్యాంపులు ఏర్పాటు చేశారు. డాక్టర్ ఎం. శ్రీనివాసులు, ఏడిఏ...ముద్ద చర్మం వ్యాధిని లంబి స్కిన్ డిసీజ్ అంటారు



అయితే క్షేత్ర స్థాయిలో రైతులు భయపడాల్సిన అవసరం లేదు ప్రభుత్వం కావాల్సిన మందులను అందుబాటులో సరఫరా చేసింది ప్రస్తుతం గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ముందస్తుగా చికిత్సలు కూడా చేస్తున్నాం ఈ వ్యాధి తీవ్రమైన ఉన్న పశువులకు ఐదు రోజులపాటు ఇంజక్షన్లు వేసి నయమయ్యే విధంగా చూస్తున్నాం కానీ పాడి రైతులు కూడా జాగ్రత్తగా ఉండి నిత్యం వాటిని చూసుకోవాలి అప్పుడే దాన్ని నయం చేసేక అవకాశాలు ఉన్నాయి. పశువులు పాకలో నిత్యం శుభ్రంగా ఉండేవిధంగా రైతులు చూసుకోవాలి లేకపోతే ఈ వ్యాధి ఇతర పశువులకు కూడా సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

- ముఖ్య అతిథిగా సీడీపీఓ రాధా



**మడకశిర,ఆగస్టు 06,మనంన్యూస్:** మడకశిర మండలం పంచాయతీ కేంద్ర మైన కదిరేపల్లి గ్రామంలో అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలను గురు వారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిరసీడీపీఓ రాధ హాజరయ్యారు.ఈ సందర్భంగా కదిరేపల్లి పంచాయతీ లోని అంగన్వాడీ కార్యకర్తలతో కలసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేష్టమన్నారు.6 నెలలు వరకు పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డలు ఎంతో ఆరోగ్యాంగా ఉంటారన్నారు.6నెలలు తర్వాత అనుబంధ పుష్టికాహారం మొదలు చేయాలన్నారు.డాక్టర్,తదితరులు మాట్లాడుతూ తల్లి పాలు శ్రేష్ఠత పట్ల స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీదేవి, కదిరేపల్లి పీహెచ్సీ డాక్టర్ శృతి, హెల్త్ సూపర్వైజర్ రాణి, సుమిత్ర, భవ్య.జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం శ్యాం,ఎంపీపీస్కూల్ హెచ్ఎం చెన్నకేశవులు,కదిరేపల్లి అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి , ప్రభావతి తిమ్మక్క అంజమ్మ చంద్రకళ సునీత,ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు,ప్రజలు పాల్గొన్నారు.



# పశుగ్రాసాల సాగుపై రైతులకు శిక్షణ



**ధర్మవరం ఆగస్టు 6, మనంన్యూస్:** ధర్మవరం మండలం చింతలపల్లి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో పాడి రైతులు, గొర్రెల పెంపకందారులకు బహువర్షికపశుగ్రాసాల సాగుపైశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహువర్షిక, ఏకవర్షిక, పప్పుధాన్య (లెగ్యూమ్) జాతులకు చెందిన ఉత్తమ పశుగ్రాసాల సాగు విధానాలు, వాటి నిర్వహణ, అధిక దిగుబడి సాధించే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్-నీనో పరిస్థితుల దృష్ట్యా నీటి ఎద్దడిని తట్టుకునే పశుగ్రాస రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ఉత్పత్తి చేసిన పశుగ్రాసం వృథా కాకుండా శాస్త్రీయ పద్ధతుల్లో నిల్వ చేసి వినియోగించుకోవాలని రైతులకు వివరించారు.వర్షాభావ పరిస్థితుల్లో పశువులకు ఏడాది పొడవునా మేత కొరత లేకుండాఉండేందుకుపెల్లెట్ సీడ్‌వినియోగం,దానిప్రాధాన్యత, ప్రయోజనాలపై నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఉప సంచాలకులు డా. శివప్రసాద్ రాజు, సహాయ సంచాలకురాలు (ఏడీ) పద్మాలత, డా. రామేశ్వర్ రావు,చింతలపల్లిపశువైద్యాధికారి డా.శేఖర్,పశుసంవర్ధకశాఖలు, గోపాల మిత్రులు, రైతులు, పాడి రైతులు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

# దుద్దేబండలో నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**పెనుకొండ ఆగష్టు 6 మనం న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పెనుకొండ మండలంలోని దుద్దేబండ గ్రామంలో రీ-సర్వే పూర్తి అయిన సందర్భంగా మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెనుకొండ తహసీల్దార్ స్వాతి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, పాల్గొని అర్హులైన రైతులకు నూతన పట్టాదారు పాస్‌బుక్‌లను అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... రైతుల భూ హక్కులను శాశ్వతంగా పరిరక్షించడం, ప్రతి ఎకరానికి స్పష్టమైన భూ రికార్డులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలు తగ్గి, రైతులకు పారదర్శక మైనసేవలుఅందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మీ భూమి- మీ హక్కు కార్యక్రమం ద్వారా రైతులకు ప్రభుత్వ రాజముద్ర ప్రత్యేక విశిష్ట సంఖ్య మరియు 13 అత్యాధునిక భద్రత,క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్తదారు పాసుపుస్తకాలు అందజేసారు. కొత్త పాసుపుస్తకాలు ఏమైనా భూమి వివరాలు తక్షణమే తెలుసుకునేలా కొత్త పట్టాదారు పుస్తకాలు ముద్రణ జరిగిందని, భూ రికార్డుల భద్రత భూయజమానులకు చట్టబద్ధమైన భద్రత కల్పించడం మరియుకబ్జాలనునివారించడం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, పారదర్శక పాలనతో ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. దుద్దేబండ గ్రామానికి మొత్తం 647 పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరుకాగా 302 మంది రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మిగిలిన పాస్ పుస్తకాలను కూడా త్వరలోఅర్హులైనరైతులకుఅందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు నూతన భద్రత లక్షణాలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు ఈశ్వర ప్రసాద్,రాష్ట్రయాదవకార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇస్లాపురం సింగల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నారాయణ స్వామి, ఇస్లాపురం మాజీ సింగల్ విండో అధ్యక్షులు జి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ నాయకులు బోయ రామకృష్ణ, వీజే పాల్యం శ్రీనివాసులు , గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాలప్ప ,బూత్ కన్వీనర్లు, నరేష్,మారుతి, హరి వీఆర్వో బషీర్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పనిసరి : ఎస్సై నభి రసూల్

**బొమ్మనహాల్ ఆగస్టు 6 మనంన్యూస్:** మండలంలోని గోవిందవాడ గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా సూర్యుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సబ్ ఇన్స్పెక్టర్ నబి రసూల్, విద్యా అధికారి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నభి రసూల్ మాట్లాడుతూ మైనర్లపై లైంగిక వేధింపు కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో వారికి రక్షణ కల్పించడానికి ఫోక్స్ చట్టం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కావున ప్రతి విద్యార్థి సైబర్, ఫోక్సో, మహిళల రక్షణ,అలాగే బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాలు నిరోధక ఉంటే చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమం లో ఆ గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు సోమనాథ్ గౌడ్ టీడీపీ నాయకులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం..

ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహణ

**పెనుకొండ ఆగస్టు 6 మనం న్యూస్ :** పెనుకొండ మండలం దుద్దేబండ పంచాయతీ పరిధిలోని 174వ బూత్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఒ జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం.. ఇంటింటా తెలుగుదేశం" కార్యక్రమాన్ని గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి పథకం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామంలో ప్రజలుఎదుర్కొంటున్నసమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ మండల కన్వీనర్ దండు ఈశ్వర ప్రసాద్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షుడు



పోతిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నారాయణ స్వామి,టీడీపీ సీనియర్ నాయకులు బి. రామకృష్ణ, పెనుకొండ రూరల్ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆదిశేష, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్యాలప్ప, యూనిట్ ఇన్‌చార్జ్‌మారుతి, బూత్ కన్వీనర్లు నరేష్, మారుతి, దుద్దేబండ నాగరాజు, మాజీ డీలర్ నరసింహ వెంకటేశు,హనుమంతు,రామాంజనేయులు, నాగరాజుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం...

### సీజనల్ వ్యాధులను తరిమికొడదాం



**బొమ్మనహాల్ ఆగస్టు 6 మనంన్యూస్ :** మండలంలోని శ్రీధరగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఏలంజి గ్రామంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులతో ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ మేరకు "దోమల పుట్టుక లేకుండా చేయడమే" మలేరియా ,డెంగు జ్వరాలు నియంత్రణలో భాగమని , ఏ వ్యక్తి డెంగ్యూ ,మలేరియా జ్వరాలకు గురి కాకూడదని దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరమని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉంచకుండా చూడడం, నీటి డ్రమ్ములపై మూతలు,ఇంటి కిటికీలకు వైర్మెస్ వేయించుకోవడం సాయంకాలం వేళల్లో వేపాకు పొగ,రాత్రివేళ దోమతెరలు వాడడం ప్రధాన కర్తవ్యం మని పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయేరియా, కరోనా లాంటి వ్యాధులు చాప కింద నీరు లాగా కొత్త కేసులు నమోదు అవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, తరచూ చేతులు శుభ్రపరచుకోవడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతి రుమాలలు వాడడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం, తాజాగా వండిన ఆహారం తినడం, తినుబండారాలపై మూతలు పెట్టడం, ఆరు బయట దొరకు తినుబండారాలు తినకూడదని ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.దోమ లార్వా నియంత్రణకు "అబేటు " ద్రావణం పిచికారి చేసారు.ఈ కార్యక్రమంలో ఏం ఎల్ హెచ్ పి బాలా జి, ఆరోగ్య కార్యకర్తలు నాగరత్నమ్మ, వెంకటరమణ , మస్తాన్, జయరాజ్ , ఆశ నాగమణి , మరియు ప్రజలు పాల్గొన్నారు.

## అవగాహనతోనే నేరాలు నియంత్రణ

### బికెఎస్ సిఐ సుబ్బరాయుడు, ఎస్సై ఆంజనేయులు

### రాఘవేంద్ర కాలనీ, బిజెపి కొట్టాలలో అవగాహన కార్యక్రమం



**బుక్కరాయసముద్రం ఆగస్టు 6, మనంన్యూస్:** మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని బుక్కరాయసముద్రం సిఐ సుబ్బరాయుడు , ఎస్ఐ పి.వై. ఆంజనేయులు సూచించారు. గురువారం స్థానిక సిబ్బంది, గ్రామ మహిళా పోలీసులతో కలసి రాఘవేంద్ర కాలనీ, బిజెపి కొట్టాలలో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అత్యవసర సమయంలో మహిళల రక్షణ కోసం 'శక్తి యాప్' ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యాప్ వినియోగంపై గ్రామస్తులకుప్రత్యక్షంగా అవగాహనకల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, ఎవరైనా మోసపోతే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తప్పుడు వార్తలను నమ్మవద్దని కోరారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ మహిళా పోలీసులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పరిటాల శ్రీరామ్ పర్యటన



**ధర్మవరం జులై 5 మనం న్యూస్ :** ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడమే లక్ష్యంగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ముదిగుబ్బ మండలం సానేవారిపల్లిలో ఆయన పర్యటించి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామస్తులు తమ సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకురాగా, సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను సంబంధిత సచివాలయ సిబ్బందితో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. భూ వివాదాలు, గ్రామ రహదారుల అభివృద్ధి,మైనార్టీలకబరస్తానకుస్థలం, బీసీ కాలనీ లో ఇంటి పట్టాల మంజూరు వంటి అం శాలపై అధికారులతో చర్చించి త్వరితగతిన పరి ష్కారం చూపేలాచర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఆశా వర్కర్లు తమ సమస్యలను శ్రీరామ్‌కు వివరించగా, వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మద్దన్నగారిపల్లి సమీపంలోని హంద్రీ–నీవా కాలు వను పరిశీలించిన శ్రీరామ్, అక్కడి నుంచి ఐదు చెరువులకు నీరందించే ప్రతిపాదనపై హంద్రీ–నీవా అధికారులతో చర్చించారు.సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా చెరువులకు నీరుఅందేలా చర్యలు చేపడతామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందనిశ్రీరామ్ అన్నారు. రానున్న మూడేళ్లలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని, ముఖ్యంగా సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.





# హైవే పక్కన సర్వీస్ రోడ్డు కోసం ధర్నా

**చిలమత్తూరు, ఆగస్ట్ 06, మనం న్యూస్ :** మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయితీ పెద్దన్నపల్లికి రాకపోకల కోసం సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ గ్రామస్థులు గురువారం ధర్నా హైవేపై ధర్నా నిర్వహించారు. బెంగుళూరు – విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వల్ల తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల కోడూరుతోపు నుండి ఎన్ హెచ్ 544జి మీదుగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలిని డిమాండ్ చేశారు. గ్రామస్థుల పోరాటానికి సిపిఐ, మరియు అనుబంధ సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, సిపిఐ నాయకులు మాట్లాడుతూ పెద్దన్నపల్లి గ్రామానికి చుట్టుపక్కల మూడు హైవేలు ఉన్నప్పటికీ సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోడూరు జిల్లా పరిషత్ హై స్కూలుకు పెద్దన్నపల్లి నుండి విద్యార్థులు రోజు రాంగ్ రూట్ నందు ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. తమ డిమాండ్ నెరవేర్చకపోతే దశల వారీగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అంతేకాకుండా గ్రీవెన్స్ రోజు సోమవారం జిల్లా కలెక్టర్‌కార్యాలయం వద్ద పెద్దఎత్తునగ్రామ స్తులతో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, నారాయణ స్వామి, సిపిఐ సత్యసాయి జిల్లా కార్యవర్గ సభ్యుడు కనిశెట్టిపల్లివినోద్ కుమార్, శ్రీరామ్ రెడ్డి, శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి,శ్రీనివాసులు, శివప్ప సిపిఐ నాయకులు కమల్ భాష,నరసింహమూర్తి,గోవింద్ రెడ్డి, చాంద్ భాషా, శ్రీని వాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పచ్చ పత్రాలే..నకిలీ రికార్డులు?



**డి. హీరేహాళ్ ఆగష్టు 6 మనం న్యూస్ :** నకిలీ పత్రాలు మరియు రికార్డుల సృష్టి అనేది చట్ట విరుద్ధమైన మోసం. చట్టాననుసరించి విధుల పట్ల బాధ్యతగా పనిచేయాల్సిన అధికారులు కొంత మంది అసలైనవి కాకుండా మోసపూరితంగా లేదా చట్ట విరుద్ధంగా పత్రాలను రికార్డులను సృష్టిం చేస్తున్నట్టుపెద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత టెక్నాలజీని సైతం లెక్కచేయకుండా కాసులకు కక్కుర్తి పడి, విధుల పట్ల బాధ్యత లేకుండా నిర్లక్ష్య ధోరణితో విధులు నిర్వహించడం తో మోసపూరితరికార్డులను సృష్టిస్తున్నారు అనేది అసలైన ప్రశ్నగా మారింది. ఇక వివరాల్లోకెళ్తే మండలంలోని పులకుర్తి రెవెన్యూ మల్లి కేతి గ్రామానికి చెందిన పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి తన భూమి రిజిస్ట్రేషన్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ఇతరుల పేర్లకు మారిపోయిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. బాధితుడి కథనం ప్రకారం, సర్వే నంబర్ 472–సీలో 3.63 ఎకరాలు, 481–హెచ్‌లో 2 ఎకరాల భూమిని 2023 మే 27న తన కుమారుడు పాటిల్ రామ్మోహన్ రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రిజిస్ట్రేషన్‌కు ముందు అప్పులు పూర్తిగా చెల్లించి, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరమే కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరంపట్టాదారు పాస్‌బుక్ కోసం తహసీల్దార్ కార్యాలయాన్నిసంప్రదించగా, భూమికి సంబంధించిన పూర్వ వివాదాలు ఉన్నాయని అధికారులు తెలిపారని వారన్నారు. పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు.ఇదే సమయంలో కొంతమంది వ్యక్తులు సర్వే నంబర్లను సబ్‌డివిజన్ చేసి నకిలీ పత్రాలతో ఇతరులకు విక్రయించారని, ఆన్‌లైన్ రికార్డుల్లో తన పేరు తొలగించి ఇతరుల పేర్లు నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయమై తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినా స్పందన రాలేదని వారు వాపోయారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈవ్యవహారంపైజిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం విచారణ ప్రారంభించి సంబంధిత వారికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన మోసాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

- రెవిన్యూ అధికారుల అలసత్వం
- రిజిస్టర్ ఒకరి పేరు రెవిన్యూ రికార్డుల్లో మరొక పేరు నమోదు
- రెవెన్యూ అధికారుల తాత్సారం... రైతుల మధ్య చిచ్చు
- భూమి రిజిస్ట్రేషన్‌లో మోసం జరిగిందంటూ కలెక్టర్‌కు బాధితుడి ఫిర్యాదు
- ఆచరణాత్మకంగా రెవెన్యూ అధికారులు
- ప్రజల సమస్యలు గాలిలో
- కలెక్టర్ ఆదేశాలు బేఖత చేస్తున్న స్థానిక రెవెన్యూ అధికారులు
- ఇప్పటికైనా స్థాయి అధికారులు స్పందించి
- క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి
- కోరుచున్న బాధితుడు



## వారాంతపుసంతకు సహకరించండి

అధికారులకు గ్రామ పెద్దలు విజ్ఞప్తి



**బొమ్మనహాల్ ఆగష్టు 6 మనంన్యూస్:** మండలం లో దర్గా హొన్నూర్ గ్రామ పంచాయతీలో వారాంతరపు సంత రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సహకారంతో మండల టిడిపి నాయకులు కొత్తపల్లి మలి కార్జున, తిమ్మరాజు సహకారంతో దర్గా హొన్నూరు బీసీ సెల్ జిల్లా అధ్య క్షులు మాజీ సర్పంచ్ కేశప్ప ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ప్రతి సోమవారం రోజున వారాంతరపు సొంత ఏర్పాటు చేయడం కొరకు తహసీల్దార్,ఎస్ ఐ, నబి రసూల్, ఎంపీడీవో మండల అధికారులు అనుమతి కొరకు విజ్ఞప్తి చేసినట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా దర్గా వ న్నరు టిడిపి నాయకులు ఎస్సీ సెల్ నాయకులు ఆనందు కొత్తపల్లి హనుమంత రెడ్డి వన్నెల్లి వాల్మీకి రామస్వామి షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రైతు కూడా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆలోచనలో భాగంగా దర్గా హోన్నూరు పంచాయతీలో కూడా రైతు పండించిన పంటను మార్కెట్లో అమ్ముకోవడానికి వీలుగా మరియు అధిక శాతం జనాభా ఉన్న గ్రామం కాబట్టి వేరే గ్రామాలకు వెళ్లి కాయగూరలు కొనుగోలు చేయడానిక వీలుగా గ్రామంలోనే సంత ఏర్పాటు చేయడం చాలా సంతోషం గా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేసారు.కావున వివిధ గ్రామాల్లో ఉన్న ప్రజలు అందరూ కూడా విషయాన్ని గమనించి ప్రతి సోమవారం రోజు కూడా మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి 7:30 వరకు కూడా సంత కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.కాబట్టి దర్గా హోన్నూర్ చుట్టూ పక్కల గ్రామాలు ప్రజలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

## ఈనెల 27 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు



**అనంతపురం, ఆగస్టు 6,మనంన్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో ఈనెల 27 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.చిత్తప్ప, కె.వీరరాజులు తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్ విడుదల చేశారు. అనంతరం జె వి వి ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పరిశోధన ఆసక్తి మరియు సృజనాత్మకతను పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సంబరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శాస్త్రీయ సమాజం ఏర్పాటు లక్ష్యంగా గత నాలుగు దశాబ్దాలుగా జెవివి తెలుగు ప్రజలతో మమేకమై పని చేస్తు న్నారు. అందులో భాగంగానే భావితరాలలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొం దించేందుకు పాఠశాలలు కేంద్రంగా పనిచేస్తుందని వారన్నారు. ఈనెల 27న పాఠశాల స్థాయిలో, సెప్టెంబర్ 11న మండల స్థాయిలో, సెప్టెంబర్ 27న జిల్లాస్థాయిలోఈసంబరాలు జరుగుతాయన్నారు.8,9,10వతరగతి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లనివారుకోరారు.జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేసినట్లు వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్ర మంలోజెవివి రాష్ట్ర ఆడిట్కమిటీకన్వీనర్ సాకేభాస్కర్, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపాల్, నగర నాయకులు నాగ రంగ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**కదిరి డిసెంబర్ 6 మనంన్యూస్:** నేడుకదిరి రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదు పరిష్కార కార్యక్రమం నిర్వహిస్తున్నారని , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , జిల్లాలోని అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నారని, ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటనలో తెలిపారు.కదిరి ఆర్డిఓ కార్యాలయం నందు శు క్రవారంఉదయం 10:00 గంటలకు, కదిరి నియోజకవర్గ ప్రజలకు సంబం ధించిన రెవెన్యూ, భూ సమస్యలు ఇతర రెవెన్యూ ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదు పరిష్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. కదిరి నియోజకవర్గ ప్రజలందరూ తమ సమస్యలకు సంబంధించిన అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీఎస్సీ అక్రమాలపై రిలే నిరాహార దీక్షప్రారంభం



**మడకశిర, ఆగస్టు 06, మనంన్యూస్ :** డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మడకశిర పట్టణంలో వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు,పార్టీశ్రేణులుపెద్దఎత్తున పాల్గొన్నారు.. అనంతరం ఇంచార్జ్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వెంటనే సిబిఐ తో విచారణ చేసి. డీఎస్సీ అవకత వకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో డీఎస్సీలో అక్రమాలకు పాల్పడి తమ పార్టీకి చెందిన వారికే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశం కల్పించడానికి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయక విద్యా ర్థులకు ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేని తెలుగుదేశం ప్రభుత్వం అసమర్థత ప్రభుత్వమన్నారు. డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయా లంటూఆయనడిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ .వైసి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర వక్కలిగా విభాగ అధ్యక్షులు జి. రంగేగౌడ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి మండల కన్వీనర్ కళ్ళుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓంకుమార్,అమరాపురం మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంయుక్త కార్యదర్శి జయరామ్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా యువజన విభాగం కార్యదర్శిలక్ష్మీనారాయణ,మడకశిర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధను, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘు నందన్, పట్టణం మున్సిపల్ విభాగం అధ్యక్షులు హరీష్,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బాబు,తాలూకాబూత్కమిటీఅధ్యక్షులు మల్లికార్జున, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న, మాజీ కౌన్సిలర్లు సిద్దప్ప, అన్వర్బాషా గారూ ,ఎం.ఎన్. స్వామి,మండల వివిధ కమిటీల అధ్యక్షులు నరసేగౌడ్, దివాకర్, విశ్వనాథ గౌడ, రవికుమార్, తదితరులు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.



## భూతప్ప కనుమలో సీడ్ బాల్స్ చల్లిన ఫారెస్ట్ అధికారి

▪ అడవుల విస్తరణకు వినూత్న కార్యక్రమం ▪ పచ్చదనం పెంపే లక్ష్యంగా సీడ్ బాల్స్ పంపిణీ



**గుడిబండ, ఆగస్టు 6 మనంన్యూస్ :** గుడిబండ మండల పరిధిలోని భూతప్ప కనుమ అటవీ ప్రాంతంలో అడవుల విస్తరణ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఫారెస్ట్ అధికారి విజయభాస్కర్ గురువారం సీడ్ బాల్స్ విత్తన ఉండలను అటవీలోని ఖాళీ ప్రదేశాల్లో చల్లారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ, సీడ్ బాల్స్లో వివిధ రకాల వృక్షాల విత్తనాలు ఉండటంతో వాటిని అడవిలోని ఖాళీ ప్రాంతాల్లో చల్లితే వర్షపు నీటి సహాయంతో మొలకెత్తి కొత్త మొక్కలుగా ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మొక్కలు సహజసిద్ధంగా పెరిగి భవిష్యత్తులో పెద్ద చెట్లుగా మారి అటవీ విస్తీర్ణాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.అడవులు పెరగడం వల్ల వర్షపాతం మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని, వన్యప్రాణులకు ఆవా సాలు లభిస్తాయని, జీవవైవిధ్యం పరిరక్షణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొ న్నారు.పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిం చాలని, అడవులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ప్రకృతిని రక్షించడం అంటే భావితరాల భవిష్యత్తును రక్షించినట్లేనని పేర్కొన్న విజయభాస్కర్,ప్రజలు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు చెట్ల నరికివేతనునిరోధించడంలోఅటవీశాఖకు సహక రించాలని కోరారు. సీడ్ బాల్స్ కార్యక్రమం ద్వారా భూతప్పకనుమ అటవీప్రాంతంలోపచ్చదనం మరి ంత పెరుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## రైతు పొలాల్లో శాస్త్రవేత్తల సందర్శన

- వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు యాజమాన్యంపై అవగాహన




**గుడిబండ ఆగస్టు 6 మనంన్యూస్ :** వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పంటలను సంరక్షించు కోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. గురువారం గుడిబండ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతుల పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం పంటల పరిస్థితిని పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, అనంతపురం నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఐ. భాస్కర్ రావు, డా. కె సి. నటరాజ్, ఎన్ జె వి సూర్య, డా. పి వెంకటరమణ, డా. యం. జాహ్నవి పాల్గొని రైతులకు శాస్త్రీయ సలహాలు అందిం చారు.పంటలప్రస్తుతపరిస్థితి,వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పోషక నిర్వ హణ యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు.వేరుశనగ మరియు కంది పంటలలో వర్షాభావపరిస్థితులను తట్టుకునేం దుకు ఎకరానికి 1 కిలో పొటాషియం నైట్రేట్ లేదా 19:19:19 నీటిలో కలిపి పిచికారీ చేయడం వల్ల మొక్కలకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని శాస్త్రవేత్తలు సూచించారు. వేరుశనగలో చీడపీడలు, తెగులు నివారణకు మ్యాంగోజెబ్ 2.5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు పంట తొలి దశలో వేప నూనె 5 ఏమిల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని పురుగు ఉద్రితిని బట్టి ఇమామెక్టిన్ బెంజోఏట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. తక్కువ కాలం పంటలైన ఉలవలు, కొర్ర, రాగులు పంటలను వేసుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా కంది పంటలో తల్లి సాలు తీయడం ద్వారా వర్షం కురుసినప్పుడు నీరు నిలబడి నేలలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండి పంట ఎదుగుదలకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. రైతులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సెప్టెంబర్ నెల వరకు అమలు చేయాల్సిన ప్రత్యామ్నాయ పంటల ను, వర్షపాతం ఆధారంగా చేపట్టాల్సిన వ్యవసాయ నిర్వహణ చర్యలు, అంతర దుక్కులు, కలుపు నివారణ, తేమ సంరక్షణ చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అలాగే నీటి పొదుపు పద్ధతులు, వాతావరణానికి అనుగుణంగా పంటల నిర్వహణ, సమయానుకూలంగా వ్యవసాయ పనులు చేపట్టడం ద్వారా దిగుబడులను పెంచుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల, శారద, రైతు సేవ కేంద్రం అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న సాంకేతిక సేవలు, ప్రభుత్వ పథకాలు మరియు దిగుబడి ఆధారిత పంటల భీమా పై వివరించారు.



# అన్నా క్యాంటీన్లు, తాగునీరు, పారిశుద్ధ్యంపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష

**-ప్రజా సేవల్లో లోపాలు సహించం.. 24--48 గంటల్లో సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**

**-ప్రజల సంతృప్తే పాలనకు గీటురాయి... ప్రతి సేవలో నాణ్యత, ప్రతి సమస్యకు సత్వర పరిష్కారమే లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, ఆగస్టు 6 మనం న్యూస్ :** జిల్లాలో ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, ప్రజా సేవల నాణ్యతపై రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అన్నా క్యాంటీన్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధిదీపాల నిర్వహణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రజల నుంచి 85 శాతానికి పైగా సానుకూల స్పందన రావడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. మడకశిర, హిందూపురం ప్రభుత్వాసుపత్రి క్యాంటీన్లు 100 శాతం ఉత్తమ సేవలు అందిస్తున్నాయని ప్రశంసించారు. అయితే పుట్టపర్తి, ఏనుములపల్లి క్యాంటీన్లలో పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తన, నిర్ణీత సమయాలకు సేవలందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పట్టణాల్లో తాగునీటి నాణ్యతపై సగటున 66.72 శాతం సానుకూల స్పందన నమోదైందని తెలిపారు. ధర్మవరం మెరుగ్గా ఉన్నప్పటికీ, మడకశిర, పుట్టపర్తి, హిందూపురం ప్రాంతాల్లో తాగునీటి నాణ్యత, సరఫరా సమయాలపై వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణలో జిల్లాలో 62 శాతం సానుకూల స్పందన ఉందని, హిందూపురం, పెనుకొండ ప్రాంతాలు మెరుగ్గా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. మిగిలిన పట్టణాల్లో కూడా వందశాతం లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగించడం, మురికికాల్వల పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వీధిదీపాల నిర్వహణలో సాయినగర్, జండవేపమాను, కుటగుల్ల తదితర ప్రాంతాల్లో ప్రతికూల స్పందన ఎక్కువగా ఉందని పేర్కొంటూ, వెలగని దీపాలను గుర్తించి 24 నుంచి 48 గంటల్లోపు కొత్త బల్బులు లేదా ఎల్ఈడీలు అమర్చి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# రాజు ముద్ర క్యూ ఆర్ కోడ్ తో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ...

**- మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డిఓ కళావతి**

**- 488 పాస్ పుస్తకాలు పంపిణీచేసిన..అధికారులు**



**గాండ్లపెంట ఆగస్టు 6 మనం న్యూస్:** మండల పరిధిలోని వేపరాల గ్రామంలో గురువారం రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరత్‌వాజ్ 488 మంది రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ పునఃసర్వేలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత రైతులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని సరిచేసుకోవచ్చన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కళావతి మాట్లాడుతూ భూ రికార్డుల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని



తెలిపారు. ప్రభుత్వం రైతుల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహులు, డిప్యూటీ తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, సి.ఎస్.డి.టి. వాణిబాయ్, మండల వ్యవసాయ అధికారి షాదబ్, మండల పశువైద్య అధికారి చెన్నకేశవులు నాయక్, వీఆర్వోలు మానస, రమణ, రామ్మోహన్, కృష్ణప్ప, చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రసాద్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ హైస్కూల్ చైర్మన్ రెడ్డప్ప నాయక్, అక్రమ్, దోనికొండ ఆనంద్, బీజేపీ మైనార్టీ రాష్ట్ర నాయకుడు అలీ మహమ్మద్, బీజేపీ నాయకులు వెంకటేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**తాసిల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ**

తహసీల్దార్ కార్యాలయం సందర్శించి కార్యాలయం రికార్డు రూమ్ కంప్యూటర్ రూమ్ లను తనిఖీ చేసినారు. రీ సర్వే పనితీరు అడిగినారు, గొడ్డువెలగలా గ్రామం నందు సిగ్నల్స్ సమస్య వున్నది. కార్యక్రమంలో మండల నాయకులు గొడ్డు వెలగల ప్రసాద్, చిన్నోడు, వెంకటరామి రెడ్డి, కేశవరెడ్డి, వెంజటరమణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం




**గాండ్లపెంట ఆగస్టు 6 మనం న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ మాధవీ లత, పాల్గొని ఎల్నినో గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు డ్రైలాండ్ టెక్నాలజీలు వర్షాభావ పరిస్థితులలో పంటల సాగు నిర్వాహణ పద్ధతులను రైతులకు వివరించారు. అలాగే రైతుల పొలాల్లో వేరుశనగ పంటను పరిశీలించి అందులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సూచనలు మరియు సలహాలు తెలియ చేయడం జరిగింది.అలాగే ఆగస్ట్, సెప్టెంబర్ లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం అవసరం.

**దీనికి అనుసరించాల్సిన ముఖ్యమైన చర్యలు ఇవి.**

1. తక్కువ వ్యవధిలో పండే మరియు బెట్టను తట్టుకొని పంట రకాలను ఎంపిక చేసుకోవాలి ఉదాహరణకు కొర్రలో గరుడ రకము 60 రోజుల్లో కోతకు వస్తుంది మరియు బెట్టను తట్టుకుంటుంది.
2. తక్కువ వర్ష భావ పరిస్థితుల్లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా కంది,సజ్జ, కొర్ర,ఉలవలు, పెసర వంటి పంటలను సాగు చేసుకోవచ్చు.
3. ప్రస్తుతం వేరుశనగ, ఆముదం పంటలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.ఈ పరిస్థితుల్లో పంటపై కరువు ప్రభావాన్ని తగ్గించి మొక్కల ఎదుగుదల మరియు దిగుబడిని మెరుగుపరచడానికి ఆకులపై పోటాషియం నైట్రేట్ లేదా19-19-19 నీటిలో కరిగే ఎరువు 10 గ్రాములు ఒక లీటర్ నీటికి పోషక ద్రావణాలలో ఏదైనా ఒకదానిని పిచికారి చేయాలని వివరించారు.

ఈ కార్యక్రమానికి మండలంలో డా సి కిరణ్ కుమార్ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త (వేరు శనగ), కదిరి డా మాధవి లత ప్రధాన శాస్త్రవేత్త, కదిరి, డా భార్గవ్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా చంద్ర శేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎం ఏ ఓ - షాదాబ్ , గాండ్లపెంట , వి ఏ ఏ, కురుమామిడి దీపికా, వి హెచ్ ఏకటారుపల్లె , ఎం పి ఈ ఓ- యామినీ, గ్రామ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అలాగే రైతుసోదరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు

# తూచా తప్పకుండా అమలు

- ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయం
- ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి



**అమడగూరు, ఆగస్టు 6 మనం న్యూస్ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలంలోని జే.కే.పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ పరిశీలకురాలు పార్వతమ్మ , వీరశైరవ లింగాయక కార్పొరేషన్ చైర్మెన్ స్వప్న ,రాష్ట్ర పట్టణ ఉపాధి కల్పన కార్పొరేషన్ డైరెక్టర్ కాలే నాయక్ ,కూటమి ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులతో వారు మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంకా సంక్షేమ ఫలాలు అందని వారు ఉంటే ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని అర్హులకు సంక్షేమం ఫలాలు లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదవాడికి సంక్షేమ లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కర పత్రాల ద్వారా చేసిన అభివృద్ధి పనులను లెక్కలతో సహా వివరిస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని సంబంధిత అధికారులతో పరిష్కార చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ,,మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప ,వల్లేపు సోమశేఖర్, హనుమంత రెడ్డి అంజనప్ప, వెంకటరెడ్డి, బోడెప్ప, శ్రీనివాసులు, రాజారెడ్డి, నారాయణస్వామి, రఘువీరారెడ్డి, కుమార్ రెడ్డి,చలం, రెడ్డప్ప, సుదర్శన్, భరత్ ,నాగేంద్ర రెడ్డి, రామాంజనేయులు ,గంగాధర్ ,కుమార్ రాయల్ ,కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, జే కే పల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై 10న దేశవ్యాప్త నిరసనలు

**నల్లచెరువు, ఆగస్టు 6 మనం న్యూస్:** రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు చట్టబద్ధ హామీ కల్పించడంతో పాటు రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం నాయకులు తెలిపారు.రైతులకు ఎంఎస్పీకి చట్టబద్ధ హామీ ఇవ్వకుండా, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్నారని వారు ఆరోపించారు.ఈ విధానాలతో రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఆగస్టు 10న నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో రైతులు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రైతులకు చట్టబద్ధమైన ఎంఎస్పీ అమలు చేయాలని, రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ చార్జీల పెంపును రద్దు చేయాలని కోరారు. వ్యవసాయానికి అవసరమైన నీటి వసతులు కల్పించడంతో పాటు కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# గోరంట్ల బీసీ హాస్టల్‌లో ఆకలి కేకలు...

- మెనూ మాయం... పోషకాహారం గల్లంతు అంటూ విద్యార్థుల ఆరోపణలు
- వార్డెన్‌ను సస్పెండ్ చేసి కొత్త వార్డెన్‌ను నియమించాలి
- విద్యార్థులు, పీఎస్‌యూ డిమాండ్





**గోరంట్ల, ఆగస్టు 6 మనం న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సురక్షిత వసతి, మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా, గోరంట్ల బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో మాత్రం పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా ఉందని విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందడం లేదని, పోషకాహారం పూర్తిగా మాయమైందని, కనీస సౌకర్యాలు కూడా లేక అర్ధాకలితో రోజులు గడపాల్సి వస్తోందని ఆరోపించారు. గత పది నుంచి పదిహేను రోజులుగా వార్డెన్ ఆంజనేయులు హాస్టల్‌కు సక్రమంగా రావడం లేదని, రోజుల తరబడి సాంబార్ అన్నంతోనే సరిపెడుతున్నారని, కోడిగుడ్లు, అరటిపండ్లు వంటి పోషకాహారం అందడం లేదని విద్యార్థులు ఆరోపించారు.



హాస్టల్ వార్డెన్

కొన్నిరోజుల పాటు గ్యాస్ లేక భోజన ఏర్పాట్లు కూడా సక్రమంగా జరగలేదని వాపోయారు. ఆకలి బాధతో చదువులపై దృష్టి పెట్టలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. హాస్టల్‌లో విద్యుత్ సరఫరా, బాత్రూంలు, పరిశుభ్రత, తాగునీటి వంటి కనీస సౌకర్యాలు కూడా అధ్వాన్నంగా మారాయని విద్యార్థులు ఆరోపిం చారు. సమస్యలపై ప్రశ్నిస్తే "ఎవరికైనా చెప్పుకోండి" అంటూ వార్డెన్ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని పేర్కొన్నారు. పవర్ బిల్లు ఎక్కువ వస్తోందనే కారణంతో విద్యుత్ సరఫరాను నిలిపివే శారని కూడా ఆరోపించారు. అంతేకాక, హాస్టల్ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, దీంతో తమ భద్రతకే ముప్పు ఏర్పడిందని విద్యార్థులు సంచలన ఆరోపణలు చేశారు. ప్రశాంతంగా చదువుకునే వాతావరణం పూర్తిగా దెబ్బతిం దని, ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తు ఎలా నిర్మించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు మెనూ ప్రకారం భోజనం లేదు... పోషకాహారం లేదు... కనీస సౌకర్యాలు లేవు, భద్రత లేదు, ఈ వార్డెన్ మాకొద్దు... వెంటనే మార్చండి" అంటూ విద్యార్థులు మీడియా ముందు కన్నీటి గళంతో తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ, గోరంట్ల హాస్టల్‌తో పాటు ఇన్‌చార్జిగా ఉన్న చిలమత్తూరు వసతి గృహంలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నట్లు ఆరోపించారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం దురదృష్టకరమని, వంట కార్మికులే హాస్టల్‌ను నడిపే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన వార్డెన్‌పై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని, పూర్తి సమయ వార్డెన్‌ను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు చేస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

– మండల కన్వీనర్ మారుతి నాయుడు



**శింగనమల ఆగస్టు 6 మనం న్యూస్ :** శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశానుసారం, మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో శిశీగనమల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు ప్రెసిడెంట్ బోయ సత్యనారాయణ మాసుల్ చంద్రమోహన్ కాయల రమణ యాదవ్ డీలర్ మసూద్ వలి పెద్దన్న ముంత నరేష్ ఫక్రుద్దీన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**కదిరి డిసెంబర్ 6 మనం న్యూస్:** నేడు కదిరి రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదు పరిష్కార కార్యక్రమం నిర్వహిస్తున్నారని , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , జిల్లాలోని అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నారని, ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటనలో తెలిపారు. కదిరి ఆర్డిఓ కార్యాలయం నందు శుక్రవారంఉదయం 10:00 గంటలకు, కదిరి నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన రెవెన్యూ, భూ సమస్యలు ఇతర రెవెన్యూ ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదు పరిష్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. కదిరి నియోజకవర్గ ప్రజలందరూ తమ సమస్యలకు సంబంధించిన అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నిప్పట్ రమణకు ఆర్థిక సహాయం

– 10వేలు ఆర్థిక సహాయం చేసిన సిమ్స్ హాస్పిటల్ ఎండీ నిసార్ యాసీన్



కదిరి, అగస్ట్06 మనంన్యూస్: కదిరి పట్టణంలోని వలిసాబ్ రోడ్డులోని షామేరియా స్ట్రీట్లో నివాసముంటున్న చిరు వ్యాపారి నిప్పట్ రమణ అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిన విషయం తెలుసుకున్న సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నిసార్ యాసీన్ ఎన్ వై పి ఎస్ ఎన్ వ్యవస్థాపకులు వెంటనే గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.10,000 నగదు ఆర్థిక సహాయం అందించి, ధైర్యం చెప్పారు. అలాగే, "మీ ఆరోగ్యానికి అవసరమైన చికిత్స కోసం సిమ్స్ హాస్పిటల్‌కు వచ్చి సంప్రదించండి. మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ మానవతా సహాయానికి నిప్పట్ రమణ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు నిసార్ యాసీన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామానికి అడుగు

– విద్యార్థులే మార్పునకు నాంది

**కుందుర్పి, ఆగస్టు 6, మనం న్యూస్ :** ప్లాస్టిక్ రహిత గ్రామానికి



అడుగు విద్యార్థులే మార్పునకు నాంది అని ఆ అపిలేపల్లి పాఠశాల, ప్రధానోపాధ్యాయుడు, బిసి, తిమ్మప్ప అన్నారు. గురువారం మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛ రథం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నుండి ప్లాస్టిక్ వస్తువులను తీసుకొని , వాటికి సరిపడా వస్తువులను బహుమతులు గా విద్యార్థులకు అందజేశారు. ఇళ్ళలోను, పాఠశాలలో విద్యార్థులు పారవేసిన ప్లాస్టిక్ బాటిల్స్ మరియు ఇతర వస్తువులను సేకరించి ఇతరులకు వాటిని ఇచ్చి వారికి కావాల్సిన వస్తువులను బహుమతుల రూపంలో తీసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చిన్నప్పుడే వీటి పట్ల పిల్లలు అవగాహన కలుగుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా లక్ష్యంతో ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, బి.సి. తిమ్మప్ప ఉపాధ్యాయులు, లక్ష్మన్న, పరమేశ్వర్, జయశ్రీ, అనసూయమ్మ, సుగుణ, రేణుక , విద్యార్థిని, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాణాలకు సిద్ధం.. మీరు సిద్ధమా...?

- వైకాపా నేతలకు తెదేపా నాయకుల సవాల్..
- ఆలయాన్ని రాజకీయ వివాదాల్లోకి లాగొద్దని హితవు..
- ఆలయ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలి..



**నల్లచెరువు, ఆగస్టు 06 మనం న్యూస్ :** పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి, ప్రసాదాల వ్యవహారంపై వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలను తెదేపా నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఆలయ వ్యవహారంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, అవసరమైతే స్వామివారి సన్నిధిలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఆరోపణలు చేస్తున్న వైకాపా నాయకులు కూడా ప్రమాణాలకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఆలయాన్ని రాజకీయ వేదికగా మార్చి రాజకీయ మనుగడ కోసం విమర్శలు చేయడం సరికాదన్నారు. పాలపాటి దిన్నె ఆలయం ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న ఆలయ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయ అభివృద్ధి ఒక్కరోజులో జరగలేదని తెదేపా నాయకులు స్పష్టం చేశారు. గతంలో వివిధ ప్రభుత్వాలు, పార్టీల హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు ప్రత్యక్షంగా చూశారన్నారు. ఏ సంవత్సరంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ సమయంలో ఎలాంటి పనులు జరిగాయి. ఎవరు నిధులు తీసుకొచ్చారు.. ఎవరి సహకారం ఎంత ఉంది అనే విషయాలు ప్రజలకు తెలుసన్నారు. ఆలయానికి రహదారి, మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలు, ఆలయ ప్రాంగణ అభివృద్ధి తదితర పనులు వివిధ దశల్లో దాతల సహకారంతో జరిగాయని తెలిపారు. గతంలో జరిగిన అభివృద్ధి పనులను రాజకీయ ప్రయోజనాల కోసం తమ ఖాతాలో వేసుకోవడం సరికాదన్నారు. ఆలయ అభివృద్ధిలో ఎవరి పాత్ర ఎంత అన్నది రికార్డులు, జరిగిన పనులే స్పష్టం చేస్తాయని పేర్కొన్నారు.

**రికార్డులు చూపిస్తాం:** తమ ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ భవనం తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన రికార్డులను చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెదేపా నాయకులు తెలిపారు. ప్రసాదాల వ్యవహారం మొదలుకుని ఆలయ అభివృద్ధి వరకు ఏ అంశంపైనైనా వాస్తవాలు, ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. అవకతవకలు జరిగాయని ఆరోపిస్తే విచారణకు కూడా తాము సిద్ధమేనని, స్వామివారి సాక్షిగా ప్రమాణం చేసి నిజానిజాలు తేల్చేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఆరోపణలు చేయడం కంటే వాటిని ఆధారాలతో నిరూపించడం ముఖ్యమని గుర్తు చేశారు.

**వైభవంగా శ్రావణమాస ఉత్సవాలు:** రాబోయే శ్రావణమాస బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెదేపా నాయకులు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే ఆలయాన్ని సందర్శించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించినట్లు చెప్పారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారి, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయానికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

**అభివృద్ధికి అందరూ సహకరించాలి:**
రాజకీయ లబ్ధి కోసం దేవుడిని, ఆలయ ప్రతిష్ఠను వివాదాల్లోకి లాగడం మానుకోవాలని తెదేపా నాయకులు హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గతంలో ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనే అంశంపై విమర్శలకు బదులు భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చే ప్రతి ఒక్కరితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెదేపా నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,బార్ బషీర్ అహ్మద్, నాగభూషణ నాయుడు,మాజీ ఎంపీపీ తాటిచెర్ల మహబూబ్ సాబ్,అశ్వర్థ నాయుడు, సహకార సంఘం అధ్యక్షులు రమణ,నరసింహ రెడ్డి,అంజినప్ప, నాగరాజు,ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శోధనపల్లిలో తల్లిపాల వారోత్సవాలు



**నార్పల ఆగస్టు 6 మనం న్యూస్ :** మండలం పరిధిలోని శోధనపల్లిలో గురువారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ కార్యకర్త సులోచన, ఏఎన్ఎం వనిత నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రయోజనాలను, లాభాలను వివరించారు. చిన్నారులకు ముర్రు పాలు అమృతంతో సమానమని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త సేవలను సద్వినం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అంగన్వాడి ఆయా పద్మావతి పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనకు సిపిఐ జీపు జాత



**నార్పల ఆగస్టు 6 మనం న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలెం నారాయణ స్వామి ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన జీపు జాత గురువారం నార్పలకు చేరింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలెం నారాయణ స్వామి, నియోజకవర్గ కార్యదర్శి కత్తి నారాయణస్వామి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులకు కనీస ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నిత్యవసర వస్తువులు, ఇంధన ధరలు పెరగడంతో సామాన్య ప్రజల జీవనం తీవ్రంగా దెబ్బతినిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, రాజారెడ్డి జిల్లా కార్యదర్శి సభ్యుడు సంజీవప్ప, కేశవరెడ్డి, రాజేష్ గౌడ్, చెన్నప్ప, మండల కార్యదర్శి సాకే గంగాధర, చేపల రామాంజి, సుధాకర, లలితమ్మ, పెద్ద పెద్దయ్య, నాగరాజు, సూరి, పెద్దక్క పాల్గొన్నారు.

## పిఎండిఎస్ వల్ల రైతులకు చాలా ఉపయోగాలు

**- డిపిఎం లక్ష్మణ్ నాయక్**



**యల్లనూరు ఆగస్టు 6 మనం న్యూస్ :** యల్లనూరు మండల పరిధిలోని కల్లూరు, తిమ్మంపల్లి గ్రామాలలో ఆర్ వై ఎస్ ఎస్ పద్ధతులు లో ఏలినో ప్రభావంతో వర్షాలు తక్కువగాకురుస్తున్నందు వలన డిపిఎం లక్ష్మ నాయక్ పర్యవేక్షణ లో. కల్లూరు తిమ్మంపల్లి గ్రామాలలో పెల్లటైస్డ్ పిఎండిఎస్ వేయడం జరిగింది 5 రకాలు ప్రధాన పంటలు, 25 రకాలు బయో డైవర్సిటీ పంటలు విత్తనాలు బీజామృతం తో విత్తనాలు శుద్ధి చేసి విత్తనాలు గుళికలు గా చేసి బీజామృతం, బంక మట్టి, ఘనజీవామృతం, బూడిద వీటితో విత్తనాలు గుళికలు చేసి ఘనజీవామృతం తో కలిపి చీని తోటలోవిత్తడం జరిగింది. దీని వలన తక్కువ నీటితో పంటలు పండుతాయి. పిఎండిఎస్ వేయడం వలన చీని చెట్లు చనిపోకుండా ఉంటాయి, బంక తెగులు రాదు.పంటలలో బెట్టను తట్టుకుంటుంది. పంటలలో దిగుబడి పెరుగుతుంది. నాణ్యమైన ఉత్పత్తులు వస్తాయి కల్లూరు తిమ్మంపల్లి గ్రామం లో రైతులు పెల్లటైస్డ్ పిఎండిఎస్ చీని తోటలో మొత్తం .15.50 ఎకరాలు విస్తీర్ణం లో విత్తడం జరిగింది . ఈ కార్యక్రమం లో దీ. రవీంద్ర తిరుపాలు నరసయ్య వెంకటేశ్వర రెడ్డి సుధాకర బాబు, ఏపీ సిఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన

**నార్పల ఆగస్టు 6 మనం న్యూస్ :** ఉద్యాన రైతులకు ఉద్యాన పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్ మార్కెటింగ్ విధానాలపై ఉద్యాన శాఖ అధికారులు గురువారం అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల సాగు, ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సి ఎస్ ఎస్ ఐ డైరెక్టర్ నారాయణప్ప, జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి, ధనుంజయ, మండల వ్యవసాయ శాఖ అధికారి చిన్న వీరస్వామి, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, రైతు సహకార సంఘం చైర్మన్ ఉమామహేశ్వర్ నాయుడు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




## ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి



**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 6:** హిందూపురం పురపాలక సంఘం నందు గురువారం తెలుగుతల్లి పట్టణ సమాఖ్య మరియు భరతమాత పట్టణ సమాఖ్యలకు ఉద్యం రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. జిల్లా పరిశ్రమల శాఖా సిబ్బంది సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మెప్మా అధికారి ఎల్.గంగులయ్య మాట్లాడుతూ ఉద్యం రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. చిన్న సంఘాలు మరియు సమాఖ్యల సమావేశాలు సక్రమంగా నిర్వహించాలని, పంచసూత్రాలు పాటించాలని సూచించడం జరిగింది.నందమూరి బాలకృష్ణ శాసన సభ్యులు ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలని సూచించారు. అదే విధంగా బ్యాంకు నందు పి ఎం ఎఫ్ ఎం ఈ, పి ఎం ఇ జి పి ద్వారా 35 శాతం సబ్సిడీతో కూడిన ఋణాలను ఉపయోగించుకోవాలని కోరారు.ఓబులేసు మాట్లాడుతూ ఈ ఋణాలు తీసుకొని చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాని అనుకునేవారు తప్పకుండా ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే ఏవైనా సందేహాలు ఉన్న, సలహాలు కావలసిన జిల్లా పరిశ్రమల శాఖ తరపున మేము సహాయం చేయగలమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి యల్.గంగులయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఏ.నాగేంద్ర, యన్.సదానంద, గంగరత్నమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ నుండి ఐ పి ఓ ఓబులేసు జే.పి.దుర్గేశ్, ఐ.పి.ఓ., సి.ఓ. లు, పట్టణ సమాఖ్య ఓ.బి. లు పట్టణ సమాఖ్య సభ్యులు ఆర్.పి.లు అందరు హాజరు కావడం జరిగింది.

## డీఎస్సీ అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలి

**- బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

**- రిలే దీక్షలుచేపట్టిన వైఎస్ఆర్సిపి నాయకులు**



**ఓడి చెరువు ఆగస్టు 6 మనం న్యూస్:** 2025 డీఎస్సీలో జరిగిన అక్రమాలపై బాధితులకు న్యాయం చేయాలంటూ శ్రీ సత్య సాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారంవైయస్సార్సీపి పార్టీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు హాజరై రిలే దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ లక్ష్మీపతి రెడ్డి నాయకులు కోళ్ల కృష్ణారెడ్డి ఎద్దుల రామసుబ్బారెడ్డి, జగన్మోహన్ చౌదరి విద్యార్థి విభాగం నాయకులు భాను ప్రకాష్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టినట్లు పేర్కొన్నారు. డీఎస్సీలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని బాధితులకు న్యాయం జరిగే వరకూ వైఎస్ఆర్సిపి పార్టీ బాసటగా నిలుస్తుందన్నారు. డీఎస్సీల్లో 16,470 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ నుంచి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టింది. అర్హులైన ఎంతోమంది పేద విద్యార్థులు అనర్హత పేరుతో పక్కన పెట్టడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు బాధ్యత వహించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓడి చెరువు మండలం టీ కుంట్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగ దళిత నిరుద్యోగి అంజినప్పకు డీఎస్సీలో 342 ర్యాంక్ వచ్చిందని సంబంధిత విద్య అర్హత పత్రాలు పరిశీలించిన అనంతరం వెరిఫికేషన్ లో అతనికున్న 40 శాతం వికలత్వాన్ని 30 శాతానికి తగ్గించి చూపించారు. దీంతో అతనికి ఉద్యోగం రాకుండా పోయిందని బాధిత నిరుద్యోగి తనకు జరిగిన అన్యాయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖ అధికారికి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా కలెక్టర్ రివెరిఫికేషన్తో పేరుతో మరోసారి వికలత్వాన్ని నిర్ధారణ చేసినప్పుడు తిరిగి 40% వికలత్వం గుర్తించడంతో అతనికి ఉద్యోగానికి అర్హత ఉన్న, నియామక ప్రక్రియ పూర్తి కావడంతో ఉద్యోగం రాలేదు. ఈనెల 10న సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ లక్ష్మీపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు తుమ్మల షామీర్ భాష,కోళ్ల కృష్ణారెడ్డి ఎద్దుల రామసుబ్బారెడ్డి ఎద్దుల సతీష్ రెడ్డి చెన్నారెడ్డి మాజీ సర్పంచులు జగన్మోహన్ చౌదరి కుర్లి సూర్యనారాయణ రెడ్డి కుర్లి నర్సిరెడ్డి ఎద్దుల వెంకట రంగారెడ్డి వెంకటరమణ, అబీద భాను భారతి సిమెంట్ రఫిక్, వాలంటరీ విభాగం అధ్యక్షులు మోహన్ నాయక్, గోవర్ధన్ రెడ్డి శ్రీనివాసులు రమణ చంద్రమోహన్ జగన్నాథ్ రెడ్డి లక్ష్మీపతి రెడ్డి పప్పసాని గంగిరెడ్డి మల్లూరి బైపరెడ్డి గంగులప్పా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది మెగా డీఎస్సీ కాదు - దగా డీఎస్సీ

**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 6:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో భాగంగా గురువారం హిందూపురం పట్టణంలోని సద్భావన సర్కిల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికావేణు రెడ్డి ఆధ్వర్యంలో రిలే దీక్షలు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇక పరిగి మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో వైసిపి పెనుగొండ నియోజకవర్గ సమన్వయకర్త జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పరిగి ఎంపీపీ సవితప్రభాకర్ పాల్గొని గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలో వైసీపీ మండల శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదే విధంగా హిందూపురంలో టీఎన్ దీపిక ఆధ్వర్యంలో ప్రారంభమైన వైఎస్సార్సీపీ రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర కార్యదర్శి - మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి హాజరయ్యారు.సీనియర్ నాయకుడు వేణు రెడ్డి ,రూరల్ ఎంపీపీ రత్నమ్మ ,చౌళూరు ఎంపీటీసీ వెంకటాపురం కృష్ణవేణి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.



## మెగా డీఎస్సీ కాదు.. యువతకు దగా డీఎస్సీ

**- డీఎస్సీ పై సిబిఐ విచారించాలి.. నారా లోకేష్ రాజీనామా చేయాలి**

**-వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి**



**నార్పల ఆగస్టు 6 మనం న్యూస్ :** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీ నియామకంలో జరిగిన అక్రమాలకు బాధ్యతగా రాజీనామా చేసే వరకు ఏపీ జెన్జీ వార్ ఆగదని వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం గాంధీ కూడలిలో వైయస్సార్ సిపి విద్యార్థి, యువజన విభాగం నాయకుల ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాలపై సిబిఐ విచారణ చేయాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని రిలే నిరాహార దీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సాకే శైలజనాథ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం నాయకులు గోకుల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాపరెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్, నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మూడు లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవినీతిని అక్రమాలను కూటమి ప్రభుత్వం కపిపుచ్చుకుంటూందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు వేదాంతం నాగరత్నమ్మ, సంయుక్త కార్యదర్శి గొల్లపల్లి ప్రతాపరెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ వలీ ఖాన్, బీసీ నాయకులు పట్నం ఫణీంద్ర, దళిత నాయకులు, రాజగోపాల్ సాకే రామాంజనేయులు, నారాయణరెడ్డి, జయరాం రెడ్డి , ఎంపీటీసీ సభ్యులు కాటమయ్య, గొల్లపల్లి శంకర్, దళిత నాయకులు ప్రభుదాస్, యువజన విభాగం నాయకులు గవ్వల సాయి, అశోక్, పాటిల్ దివాకర్, నౌషద్, సహాయిల్, హరినాథ్ రెడ్డి తైతాలు పాల్గొన్నారు.

# ప్రచారానికి వెళ్లి... మానవత్వాన్ని చాటుకున్న నిమ్మల శ్రీధర్



**- మంచాన పడిన నిరుపేదను చూసి చలించిన టీడీపీ నేత... అక్కడికక్కడే ఆర్థిక సాయం**
**-కంటితో చూసి... చేతితో సాయం చేసిన నిమ్మల శ్రీధర్**

**గోరంట్ల ఆగస్టు 6 మనం న్యూస్ :** రాజకీయాలు ప్రజల వద్దకు తీసుకెళ్లడమే కాదు... వారి కష్టాలను కంటితో చూసి, చేతితో ఆదుకోవడం కూడా నిజమైన ప్రజాసేవేనని టీడీపీ మండల నేత నిమ్మల శ్రీధర్ మరోసారి నిరూపించారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో మంచాన పడి బాధపడుతున్న నిరుపేదను చూసి చలించిన ఆయన, ఎలాంటి హడావుడి లేకుండా అక్కడికక్కడే ఆర్థిక సాయం అందించి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమం ఓ సేవా కార్యక్రమంగా మారింది. గోరంట్ల పట్టణ నాలుగో వార్డు పులేరు రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా టీడీపీ మండల నేత, గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ స్థానికంగా నివసిస్తున్న ముద్ద రాసప్ప కుటుంబానికి చెందిన అంజనేయులు అనారోగ్యంతో మంచాన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రత్యక్షంగా గమనించారు.వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని శ్రీధర్ మనసు చలించింది. వైద్య చికిత్సల కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంజనేయులకు వెంటనే తన వంతు ఆర్థిక సాయం అందజేసి, అవసరమైతే మరింత సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు.శ్రీధర్ చూపిన మానవత్వానికి స్థానికులు ప్రశంసలు కురిపించారు. ప్రజా సమస్యలు వినడమే కాకుండా, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం నిజమైన ప్రజాసేవ అని పలువురు అభిప్రాయపడ్డారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ అండగా ఉంటుంది

**-ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతా...**
**-ఎ పి ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు ఎస్ సోమల నాయక్**

**పుట్టపర్తి ఆగస్టు 6 మనం న్యూస్:** గిరిజనుల అభివృద్ధి కోసం పలు అంశాలను రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఏపీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు ఎస్. సోమ్లా నాయక్ గురువారం విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని ఉండవల్లిలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు, కదిరి నియోజకవర్గానికి చెందిన ఎస్. సోమ్లా నాయక్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా గిరిజనుల సంక్షేమం, గిరిజన గురుకుల విద్యాలయాల ఏర్పాటు, గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి వంటి పలు కీలక అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీ సత్యసాయి జిల్లాలో రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యా, వైద్య సౌకర్యాల విస్తరణ, గిరిజన గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపుపై ప్రత్యేకంగా మంత్రికివినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, "మీరు కేవలం కదిరి నియోజకవర్గానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలోని తండాలను గిరిజన గ్రామాలను విస్తృతంగా సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలనీ. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు. మీకు ఎలాంటి అవసరం వచ్చినా నేను వ్యక్తిగతంగా అండగా ఉంటాను. మీ కుటుంబానికి కూడా నా పూర్తి సహకారం ఉంటుందనీ. మీరు ప్రజల తరపున తీసుకొచ్చే ప్రతి సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందనీ భరోసా ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

కదిరి నియోజకవర్గ గిరిజన గ్రామాలలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారన్నారు.గిరిజనుల అభ్యున్నతి, కదిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గిరిజన గ్రామాల్లో ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సమావేశం గిరిజన సంక్షేమం, కదిరి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతంపై సానుకూల చర్చలకు వేదికగా నిలిచిందన్నారు. గిరిజనుల సంక్షేమానికి, కదిరి నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం పార్టీ బలోపేతం కోసం. ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగుతానని ఎస్. సోమ్లా నాయక్ తెలిపారు.



# ఉపాధి హామీ - ఉద్యానవనం - పశుసంవర్ధకంపై కలెక్టర్ సమీక్ష

**- లక్ష్యాల సాధనలో వేగం పెంచండి...**
**వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి**
**- వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని మొక్కల నాటే కార్యక్రమం వేగవంతం చేయాలి...పశుగ్రాస కొరత రాకుండా ముందస్తు చర్యలు.**
**-పాడి రైతులకు విత్తనాలు, దాణా పంపిణీ వేగవంతం..ప్రతి గ్రామంలో పశువులకు నీటి సౌకర్యం కల్పించాలన్న కలెక్టర్**



**పుట్టపర్తి, ఆగస్టు 6 మనం న్యూస్:** వికసిత్ భారత్--గ్రామీణ్ ఉపాధి హామీ , ఉద్యానవన తోటల అభివృద్ధి, పశుసంవర్ధక శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 26,615 మంది వేతనదారులు ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారని పేర్కొన్న కలెక్టర్, సగటు దినసరి వేతనం రూ.286.19 (91.73శాతం ) సాధించడం సంతృప్తికరమని తెలిపారు. అయితే కదిరి, నల్లచెరువు, ఓబులదేవరచెరువు, రొద్దం మండలాల్లో పనుల పురోగతిని మరింత వేగవంతం చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉద్యానవన తోటల అభివృద్ధిలో జిల్లాకు నిర్దేశించిన 7,500 ఎకరాల లక్ష్యంలో 4,461 ఎకరాలు గుర్తించి, 4,003 ఎకరాలకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే 1,540 ఎకరాల్లో గుంతల తవ్వకం, 226.78 ఎకరాల్లో మొక్కల నాటడం పూర్తయిందని పేర్కొంటూ, వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. పశుగ్రాస కొరతను నివారించేందుకు చెరువు గర్భాలు, ప్రభుత్వ భూములను వినియోగించి సముదాయ పశుగ్రాస పెంపకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డీడబ్ల్యూఎంఏ కన్వర్జెన్స్ ద్వారా 200 ఎకరాల చెరువు గర్భాలను గుర్తించామని తెలిపారు. పాడి రైతులకు 30 ఎంటీల పశు గ్రాస విత్తనాలు ఉచితంగా, అలాగే 50 శాతం సబ్సిడీపై 800 ఎంటీల పశువుల దాణా పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పశువులకు నీటి తొట్లు నిరంతరం పనిచేసేలా గ్రామీణ నీటి సరఫరా , పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూఎంఏ పీడీ విజయప్రసాద్, పశుసంవర్ధక శాఖ జేడీ బ్రహ్మవేదతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
**- వైసిపి ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు వెళ్లగొట్టారు**
**- కూటమి ప్రభుత్వంతో రెండేళ్లలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్లతో భారీ పెట్టుబడులు**
**- ఒక్క పుట్టపర్తి నియోజకవర్గానికే రూ.1.51 లక్షల కోట్ల భారీ పరిశ్రమలు**



**అమడగూరు, ఆగస్టు 06 (మనం న్యూస్):** వైసీపీ పాలనలో రాష్ట్రానికి రావాల్సిన అనేక పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి సుమారు రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొనర్ మండలంలోని జౌకలకొత్తపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పుట్టపర్తి నియోజకవర్గానికి రూ.1.51 లక్షల కోట్ల విలువైన భారీ పరిశ్రమలు మంజూరయ్యాయని, వాటి ద్వారా వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు భూ హక్కులను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు.

అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాలలో అందుతున్న విద్యాభ్యాసం, విద్యా ప్రగతి, నాణ్యమైన భోజనం , పౌష్టికాహారంపై విద్యార్థులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.



రాష్ట్రంలో విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేలా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకుని వారికి ప్రోత్సాహకరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నోటు పుస్తకాలను విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ చైర్మన్ స్వప్న పార్వతమ్మ, డైరెక్టర్ కాలే నాయక్ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,జయచంద్ర మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , ఇన్చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి.ఎంపీడీఓ శకుంతల ,ఇతర శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉపాధ్యాయులు సుధీర్ పుల్లారెడ్డి , వెంకటరమణ నాయక్ , లలిత ,దివాకర్ రెడ్డి,మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కందుకూరు పల్లిలో టిడిపి సీనియర్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే**

తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు టీడీపీ మాజీ కన్వీనర్ సుబ్బయ్య మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి లను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న టీడీపీ సీనియర్ నాయకులు నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ఆన్ మ్యాప్ ఓటర్‌లకు నోటీసులు పంపిణీ చేయండి

**- ఆర్డిఓ కళావతి**

**గాండ్లపెంట ఆగస్టు 6 మనంన్యూస్ :** స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు సర్ ప్రోగ్రాం విషయమై ఆర్ డి ఓ కళావతి బి యల్ ఓ లు, సూపర్వాజర్లు కు ఓటరు జాబితా లో వున్నా ఆన్ మ్యాప్డ్ ఓటరలుకు నోటీసులు పంపిణి, ఓటరుకు రసీదు ఇవ్వడం చేయాలి, అలాగే అభ్యంతరములు స్వికరించాలి, అనామాలీస్ కూడా జరగాలని నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలి అని 18 సం లు నిండిన యువత ఓటు హక్కు నమోదుకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చును అని తప్పులు ఉన్నట్లయితే ఫారం 8 నందు నమోదు చేసుకొనవచ్చును అని ఓటరు జాబితా బి యల్ ఓ ల దగ్గర అందుబాటులో ఉంటుంది ఎన్నికల సంఘం వారు బి యల్ ఓ లకు ఫోన్ బ్యాటరీ లు ఇవ్వడమైనది అని తెలియజేశారు.ఈ సందర్బంగా వారు ఎన్నికల సంఘం నకు కలెక్టర్‌కి ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, యం పి డి ఓ, ఆపరేటర్ అరుణ్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.





# రీసర్వే మాటున రైతులుకు అన్యాయం చేయవద్దు.

–గ్రామసభలో రెవెన్యూ అధికారులును రైతులు నీలదీత

**కుందుర్పి ఆగస్టు 6 మనం న్యూస్ :** రీసర్వే మాటున రైతుల పొలాలలో విస్తీర్ణం తగ్గించేలా అన్యాయం చేయవద్దని, రైతుల గళంనురెవిన్యూ అధికారుల దృష్టికి వినిపించారు. గురువారం మండల పరిధిలోని కరిగాని పల్లి గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామ సభలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రీసర్వే పక్రియలో చోటు చేసుకున్న లోపాలును పై తమకు సమాధానం చెప్పాలని రెవెన్యూ అధికారులను నిలదీశారు. ఈ నేపథ్యంలో రీసర్వే ప్రక్రియలో జరిగిన లోపాలును వివరించారు. భూముల విస్తీర్ణంలో తేడాలును సరిహద్దుల నమోదులో పొరపాట్లును, రైతులు అధికారులుకు తెలిపిన అభ్యంతరాలను పట్టించుకోకపోవడం లేదని రైతులు తహశీల్దార్ అధికారి వద్ద రైతులు ఏక కరువు పెట్టారు. రైతు పొలంలో వున్న విస్తీర్ణం కన్న తగ్గుమఖంచేసేలా రీసర్వే చేస్తే ఏలాని వారు ఆవేదన వెలబుచ్చారు. రీసర్వే పేరుతో రైతులకు అన్యాయం చేయొద్దని ,రైతు చేసిన ప్రతి అభ్యంతరాన్ని పరిశీలించి న్యాయం చేయాలిని డిమాండ్ చేశారు. రీసర్వే ను అవసరమైతే పునఃసర్వే నిర్వహించాలి" అని రైతులు కోరారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. రైతు విస్తీర్ణం పొలంలో తగ్గుముఖం లేకుండా పారదర్శకంగా రీసర్వే నిర్వహించాలని ఆకాంక్షించారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. రైతు నష్టపోతే గ్రామం నష్టపోతుందన్నారు. కార్యక్రమంలో రీసర్వేలో రైతులుకు న్యాయం చేస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. సింగల్ విండో అధ్యక్షులు, చిత్రలింగప్ప , మాజీ సర్పంచ్ ,లింగప్ప తిప్పేస్వామి, నాగేంద్ర, ధనుంజయ, శిగన్న, హనుమంత, రాజప్ప, ఈర గుండి, చిక్కబొమ్మాయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకపాలననుఎండగట్టాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి



**శింగనమల ఆగస్టు 6 మనం న్యూస్ :** శింగనమలలో కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జీపు జాతాలు నిర్వహించుచున్నారు. అందులో భాగంగా గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బి కేశవరెడ్డి, చిన్నప్ప యాదవ్, సంజీవప్ప, రాజేష్ గౌడ్ ,శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి ల జీపు జాతా బృందం శింగనమలకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కలమందు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని ప్రజలకు అనేక వాగ్దానాలు చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేని ద్రవ్యోల్బణం, విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుచించకపోతున్న ప్రజాస్వామ్యం, పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది, మోడీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానం కావాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల సకాలంలో వర్షాలు కురవక, రైతులువిత్తిన విత్తనాలు మొలకెత్తక నష్టాల ఊబిలో కూరుకుపోయారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులను ఆదుకోకపోతే అధోగతి పాలవుతారని, ప్రత్యామ్నాయ పంటల కోసం తగిన చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్, గార్లదిన్నె మండల కార్యదర్శి రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, ఓబులపతి,బయన్న, రామాంజనేయులు, రూప్లా నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎల్ నినో ప్రభావం పై అవగాహన

**పెద్దవడుగూరు ఆగస్టు 6 మనం న్యూస్:** ఎల్ ని నో వాతావరణము పరిస్థితుల్లో భాగంగా పెద్దవడుగూరు మండలం పరిధిలోని. చిన్న వ దుగూరు దిమ్మగుడి చిత్రచేడు గ్రామాలలో గురువారము రైతులకు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నీనో ప్రభావం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక మీద వ్యవసాయ విశ్వ విద్యాలయ ఎల్ నినో సన్నద్ధత బృందం అవగాహన కల్పించడం జరగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ఉద్యాన విభాగం డా త్రికల మాధవి మాట్లాడుతూ. ప్రస్తుతం ఎల్నినో కారణంగా పంటల సాగు, వాటి పరిస్థితి మీద పలు సూచనలు. సూచిస్తూ వ్యవసాయ పంటలు బెట్ట పరిస్థితుల నుండి తట్టుకోవడానికి మెట్ట పంటలైన పత్తి, కంది, వేరుశనగ, వరి తదితర పంటలకు పొటాషియం నైట్రేట్ 5గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు అదేవిధంగా. ఉద్యాన పంటలయిన చీనీ,దానిమ్మ, టమాటో, ఉల్లి తదితర పంటలకు రైతులు క్రమం తప్పకుండా పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.. అదేవిధంగా (ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన) కింద పత్తి, వరి,కంది,ఆముదం,ఎండు మిరప తదితర పంటలకు బీమా ఆగస్టు నెల 15 వ తేదీ వరకు అవకాశం.ఉందని రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ వెంకటరాముడు తెలిపారు. అలాగే పశువులకు గడ్డి కొరత అధిగమించడానికి వివిధ గడ్డి రకాలను సాగు చేసుకోవడం వల్ల పాల దిగుబడి మరియు నాణ్యత తగ్గకుండా కాపాడుకోవచ్చని . వాతావరణం అనుకూలంగా టీకాలు వేయించడం వల్ల పశువుల్లో వ్యాధులు. రాకుండా ప్రబలకుండా కాపాడుకోవచ్చని పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్త డాక్టర్ కే మాధవి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఖఎఖ రెడ్డిపల్లి డా త్రికల మాధవి,-ాణాూ శ్రీ వెంకట రాముడు, ాూ శ్రీ దీ.ముని కృష్ణ, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల అనంతపురం డా.దీప, డా. మీరా దేవి, కుమారి +. జ శ్రావ్య మరియు ాూ శ్రీకాంత్, మురళి కృష్ణ, హరినాథ్ రెడ్డి మానస ఒ సునీత ,గ్రామ రైతులు. తదితరులు.పాల్గొన్నారు.



# అధిక ప్రమాద గర్భధారణలను ముందుగానే గుర్తించాలి

– ఏఎన్ఎంలకు ప్రత్యేక శిక్షణ... మాతా శిశు మరణాల నివారణే లక్ష్యం

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఫైరోజా బేగం



**పుట్టపర్తి ఆగస్టు 6మనం న్యూస్ :** గర్భిణీలలో అధిక ప్రమాద పరిస్థితులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించడం ద్వారా మాతా--శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఫైరోజా బేగం తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. ఎస్. చెన్నారెడ్డి ఆధ్వర్యంలో, ఆర్మాన్ సంస్థ ప్రతినిధి డా. చరణ్ తేజ్ నిర్వహణలో పుట్టపర్తి డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు (ఏఎన్ఎంలు)కు అధిక ప్రమాద గర్భధారణ గుర్తింపు, నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డా. కె. గాయత్రి, డా. దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో గర్భధారణ ప్రారంభ దశలో వైద్య చరిత్ర సేకరణ, గర్భిణీల నమోదు, రక్తహీనత, అధిక రక్తపోటు, గర్భధారణలో మధుమేహం, ప్రసవానికి ముందు రక్తస్రావం, మూర్ఛ వ్యాధి, క్షయవ్యాధి, జ్వరం, గతంలో సిజేరియన్ ప్రసవం జరిగిన చరిత్ర, గుండె సంబంధిత వ్యాధులు వంటి అధిక ప్రమాద పరిస్థితులను గుర్తించే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఫీల్డ్ స్థాయిలో కేసులను ఎలా నిర్వహించాలి, అవసరమైన సమయంలో ఉన్నత వైద్య కేంద్రాలకు ఎలా రిఫర్ చేయాలనే అంశాలపై కూడా శిక్షణ ఇచ్చారు. మిగిలిన అంశాలపై శుక్రవారం (ఆగస్టు 7) రెండో రోజు శిక్షణ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణ అనంతరం ఏఎన్ఎంలకు ప్రీ-టెస్ట్, పోస్ట్-టెస్ట్ నిర్వహించి వారి అవగాహనను అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. సునీల్, పద్మజ, డీపీఎం నాగరాజు, డీపీహెచ్ఎన్వో వీరమ్మ, సీఎచ్వో వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడమే ఫ్రెండ్స్ లక్ష్యం

–డ్రగ్స్ నిర్మూలన, యాంటీ ర్యాగింగ్, మహిళా భద్రత, సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు

–విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి...

– కదిరి రూరల్ సీఐ నాగేంద్ర





**కదిరి రూరల్ ఆగస్టు 6 : మనం న్యూస్:** ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన, యాంటీ ర్యాగింగ్, విద్యార్థుల భద్రత, మహిళా భద్రత, సైబర్ క్రైమ్‌పై ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి రూరల్ సీఐ నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని సూచించారు. ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, విద్యాసంస్థల్లో పరస్పర గౌరవం, స్నేహభావంతో మెలగాలని తెలిపారు. విద్యార్థినులు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని అవగాహన కల్పించారు. అలాగే ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ సీఐ నాగేంద్రకు దేవుని ప్రతిమ చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమాల మీద ఫ్రెండ్స్ ట్రస్ట్ వ్యాసరచన పోటీలు పెట్టి గెలుపొందిన వారికి మెడల్స్ , షీల్డ్ బహుమతులు సిఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై చెన్నయ్య కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సావిత్రి కస్తూరిబాయ్ ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ ఎద్దుల రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు చేయూత... ప్రభుత్వ పాఠశాల క్రీడాకారులకు రూ.15 వేల క్రీడా సామగ్రి

–జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులకు అండ

– పి ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ




**గోరంట్ల, ఆగస్టు 6 మనం న్యూస్ :** ప్రతిభకు సరైన ప్రోత్సాహం లభిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలరనే నమ్మకంతో పి ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, గోరంట్లకు రూ.15 వేల విలువైన క్రీడా సామగ్రిని అందజేసింది. జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొస్తున్న విద్యార్థులకు ఈ సహాయం మరింత ప్రోత్సా హాన్ని అందించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి. ఈశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో స్వచ్ఛంద సంస్థల సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పిఆర్‌డిఎస్ సంస్థ అందించిన క్రీడా సామగ్రి విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించేలా ప్రేరణనిస్తుందని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కమళ్ళ భాష, అజీమ్ భాష, ఉపాధ్యాయ బృందం పిఆర్‌డిఎస్ సంస్థ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డికి కృత జ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.